www.ninadam.co.in

# నినాదం

TELANGANA

మంగళవారం 11-2-2025 | సంపుటి : 21 | సంచిక : 146

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-

ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు

## ప్రతిపక్ష హోదా ఎందుకు?

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ**

**టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్**



**హైదరాబాద్, (నినాదం):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హొదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు.

## సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు



➤ 2వ పేజిలో..

# అభివృద్ధి చెందటం తప్పా?

### పదాని ఒకే ఎన్నిక వెనుక ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ దాని సారాంశం

## రాష్ట్రాల హక్కులు లాక్కునేందుకు కేంద్రం యత్నం

### దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

### మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం



**హైదరాబాద్, (నినాదం):**

**ఉత్తరాది రాష్ట్రాలకంటే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయనా కేంద్రం నిధులు విడుదల చేయడం లేదా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశం.. ఒకే ఎన్నిక నిజానికి ఒకే వ్యక్తి..ఒకే పార్టీ అనే విధానమని..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రహస్య అజెండా అదే అని రేవంత్ రెడ్డి అన్నారు. నియోజక వర్గాల పునర్విభజన మరో అంశమని, కుటుంబ నియంత్రణ విధానంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాది ని శిక్షిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మలయాళీ దినపత్రిక మాతృభూమి కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం ప్రసంగించారు.**

రాజ్యాంగం ప్ర సాదించిన గ్యారంటీలను, మన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అ నేది నినాదం మాత్రమే కాదని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం లాకోవాలని చూస్తోందని, అందుకు ప్రధాన ఉదాహరణ యుజిసిలో సంస్కరణల పేరిట విసిల నియామకాన్ని సిఎం గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఒక్కతాటిపైకి రాకుంటే ఇప్పుడున్న పార్లమెంట్ స్థానాలు కూడా జనాభా దామాషా ప్రకారం తగ్గే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు లాంటిదని అన్నారు. తెలంగాణను భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్.. విజన్ -2050, దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పనిచేయాలనే దానిపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ఒక ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా వార్చాలనుకుంటున్నామని వివరించారు. తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించామని, 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్ వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉందని, చార్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి అని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్స్‌తో 100 శాతం నెట్ జీరోగా మార్చు చేయనున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, దేశంలోని ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నామన్నారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుందని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గత యాభై ఏళ్లుగా కాలుష్యం కోరల్లో చిక్కి మూసీ కనుమరుగయ్యే స్థితికి చేరిందని, తమ ప్రభుత్వం మూసీకి పూర్వ వైభవం తీసుకురావాలనుకుంటోందన్నారు. గోదావరి నీటిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా

➤ 2వ పేజిలో..

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని హర్దీవ్‌సింగ్ ట్వీట్

**ధన్యవాదాలు తెలిపిన పవన్‌కల్యాణ్**



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే పవన్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అయితే దీనిపై స్పందిస్తూ పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌కు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీరు నాపై చూపిన సానుభూతి, విషెస్, మీ మాటలు నాకు అపారమైన శక్తినిచ్చాయి" అని పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశానికి కూడా పవన్ కల్యాణ్ హాజరు కాలేదని సమాచారం. పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు.

## సీఐడీ అధికారుల ఎదుట గైర్హాజరైన రాంగోపాల్ వర్మ

**సినిమా ప్రమోషనల్ వల్ల**

**రాలేకపోతున్నానని వివరణ**



**అమర్థావత్తి, (నినాదం):** గుంటూరు సిఐడి అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరపున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.

2

ఫిరాయింపు ఎమ్మెల్యేల

## కేసు విచారణ

2

**సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్**

**మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం**



➤ 2వ పేజిలో..

**న్యూఢిల్లీ, (నినాదం):** భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు.

## నమ్మించి యువతిపై లైంగిక దాడి చేసిన ఆటోడ్రైవర్



➤ 2వ పేజిలో..

**న్యూఢిల్లీ, (నినాదం):** ఎండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కుంభమేళాలా

## భారీగా భక్తుల తాకిడి

**కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు**

### ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్ మూసివేత



➤ 2వ పేజిలో..

**న్యూఢిల్లీ, (నినాదం):**

కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.


కల్తీ నెయ్యిపై దూకుడు పెంచిన

## సీట్‌బృందం

### మరో కొందరి అరెస్టుకు రంగం సిద్ధం

**అమరావతి, (నినాదం):**

**తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది.**



గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్ట్‌లో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది. దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇప్పించడం వెనుక ఉన్న వ్యక్తులు సమాచారాన్ని సిట్ బృందం తెలుసుకుంది. టీటీడీ గత పాలకవర్గంలోని కీలక వ్యక్తులు ఒకరిద్దరు ఏఆర్ డెయిరీ పేరు సిఫార్సు చేశారని సీట్‌కు కీలక సమాచారం అందింది.

అర్చకులు రంగరాజన్‌పై

## దాడి కలిచివేసింది : పవన్ కల్యాణ్



**అమరావతి, (నినాదం):** చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

ఆలయ అర్చకులపై

## దాడి చేయడం దారుణం

**ఆలయాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి : కేటీఆర్**



**హైదరాబాద్ (నినాదం):** ఆలయ అర్చకులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ అన్నారు. సోమవారం ఉదయం అర్చకుడు రంగరాజన్‌ను కేటీఆర్ కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కుటుంబం సేవ చేస్తోందన్నారు. రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు. రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. వారిలో 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డిని ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని సోమవారం మొయినాబాద్ పోలీసులు.. అరెస్ట్ చేశారు. అలాగే పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

పోలీసులతో బేరసారాలకు

## దిగిన మస్తాన్ అలీ

**విచారణలో కొత్తకొత్త విషయాలు వెలుగులోకి**

**హైదరాబాద్ (నినాదం):** నగ్న వీడియోల కేసులో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని అరెస్ట్ చేసిన పోలీసులు జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. అలాగే మస్తాన్ సాయి ఎఫ్ఐఆర్‌లో కూడా కీలక విషయాలు వెల్లడించారు పోలీసులు. నగ్న వీడియోలే కాకుండా డ్రగ్స్ పార్టీలు కూడా చేసుకున్నట్లు బయటపడింది. వారాంతరాల్లో మస్తాన్ సాయి ఇంట్లో జరిగే డ్రగ్స్ పార్టీలకు యువతీయువకులు పాల్గొన్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో డ్రగ్స్ బయటపడటంతో నార్కోటిక్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. ఇక తాజాగా మస్తాన్ సాయి లావణ్య కేసులో మరో ఆడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మస్తాన్ సాయి, అతడి తండ్రి మాట్లాడిన ఆడియో బయటపడింది. వీరు ఏకంగా పోలీసులతోనే బేరసారాలు ఆడినట్లు ఆడియోలు స్పష్టంగా వినిపిస్తోంది. మస్తాన్ సాయిపై లావణ్య పెట్టిన కేసులో పోలీసులతో బేరసారాలకు దిగారు వీరు. గతంలో ఏపీలోని గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిపై లావణ్య కేసు పెట్టింది. ఈ క్రమంలో ఈ కేసును తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పోలీసులతో బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. ఛార్జ్‌షీట్ వేసే సమయంలో తమకు అనుకూలంగా రాస్తే డబ్బులు ఇస్తామని మస్తాన్ సాయి, అతడి తండ్రి పోలీసులకు తెలిపారు. పోలీసులకు డబ్బులు ఎరవేసి మరీ తనకు అనుకూలంగా కేసును మార్చుకున్నాడు మస్తాన్ సాయి. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ఉన్నది ఉన్నట్లుగా కాకుండా మనకు అనుకూలంగా ఛార్జ్‌షీట్ ఉండాలని తండ్రితో మస్తాన్ సాయి మాట్లాడిన ఆడియో ఇప్పుడు సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. గతంలో మస్తాన్ సాయి సోదరి వద్దకు లావణ్య వెళ్లింది. ఈ క్రమంలో ఆమె వీడియోలు తీశాడు మస్తాన్ సాయి. దీనిపై ప్రశ్నించగా లావణ్యపై విచక్షణారహితంగా దాడి చేశాడు.. అంతేకాకుండా లైంగిక దాడికి కూడా పాల్పడినట్లు అప్పట్లో పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది లావణ్య.ఈ కేసుకు సంబంధించి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కాకుండా తమకు అనుకూలంగా ఛార్జ్‌షీట్ వేసే విధంగా పోలీసులతో మస్తాన్ సాయి, తండ్రి బేరసారాలు ఆడినట్లు తెలుస్తోంది. పోలీసులు కూడా మస్తాన్ సాయికి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నగ్నవీడియోలు, డ్రగ్స్ కేసుకు సంబంధించి సోమవారం మస్తాన్ సాయిని పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది.

## పాతబస్తీలో అగ్ని ప్రమాదాలు

**సుమారుగా 30 షాపులు దగ్ధం..**
**20 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలు ఆర్పించిన సిబ్బంది**

**హైదరాబాద్ (నినాదం):** :అగ్ని ప్రమాదాలతో నగరవాసులను కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఎప్పుడు ఎటువైపు నుంచి అగ్నిప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాజాగా పాతబస్తీ చార్మినార్ సమీపంలో దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగో అంతస్తులో ఉన్న బట్టల షాప్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వరుసగా ఉన్న పలు షాపులకు మంటలు వ్యాపించి ఆస్తి నష్టం వాటిల్లిందని వ్యాపారులు తెలిపారు. సుమారు 30కి పైగా బట్టల షాపులకు మంటలు అంటుకున్నాయి... 20 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. రంజాన్ పండుగా దగ్గర పడుతుండడంతో బట్టల షాపు యజమానులు కొత్త స్టాకును తెచ్చిపెట్టారు... అగ్ని ప్రమాదంలో భారీగా నష్టం జరగడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆస్థి నష్టం భారీగానే జరిగినట్టు ప్రాథమిక అంచనా వేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదము జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగస్వాములు కావాలి

- గత ప్రభుత్వ అక్రమాల్లో విచారణకు సహకరించాలి
- ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదన్నదే లక్ష్యం
- హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాల
- అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి
- చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా రుణాలు అందించాలి
- బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి

02



# సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

### ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ది దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్ధిదారుల కోసం తమ స్థలంలో లబ్ధిదారుడు ముగ్గు పోసుకొని సిద్దమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్ధిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్త యిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయ నుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అం దించాలని నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణ యించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియో జకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

### సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్

### మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, (నినాదం):** భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బీఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

## కుంభమేళాలా భారీగా భక్తుల తాకిడి

**న్యూఢిల్లీ, (నినాదం):** కుంభమేళాలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. కోట్లమంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కు పోటెత్తుతుండడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో విపరీతమైన ట్రాఫిక్ వల్ల స్థానిక ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. జనసమూహం ఎంతగా ఉందంటే నగరమంతా ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రయాగ్‌రాజ్‌లోని సంగం రైల్వే స్టేషన్ కూడా భారీ జనసమూహం కారణంగా మూసివేసినట్లు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి ప్రకటన వెలువడింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళా సందర్భంగా 8 స్టేషన్లలో రైల్వే పనులు క్రమపద్ధతిలో జరుగుతున్నాయని ఆయన అన్నారు. దీనికోసం రాష్ట్ర పరిపాలన, న్యాయమైన పరిపాలనతో సహకారం, సమన్వయంతో పని జరుగుతోంది. ఆదివారం ప్రయాగ్‌రాజ్ జంక్షన్ నుండి 330 రైళ్లు బయలుదేరాయని ఆయన చెప్పారు. ఎక్కడా సమస్య లేదు. ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తే, వాటిని పట్టించుకోవద్దని తెలిపారు. మహా కుంభమేళాకు ఊహించని రీతిలో భారీగా భక్తులు తరలివస్తున్నారు. కనీసం కాలు తీసి కాలు వేయలేనంతగా భక్తులు వస్తున్నారు. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలివచ్చారు. దీంతో వారణాసి, కన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో ఊహించని విధంగా భక్తులు తరలి రావడంతో రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిపోయింది. ఇలా దాదాపు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో భక్తులకు నరకం కనిపిస్తోంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాకుంభం ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు.

### కుంభమేళా నిర్వహణలో

# యోగి విఫలం

**లక్నో, (నినాదం):** అధిక రద్దీ కారణంగా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈవిషయంపై ఇప్పటికే ప్రతిపక్షాలు అధికార ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. తాజాగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ యోగి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ప్రయాగ్‌రాజ్ ప్రజలు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటం లేదన్నారు. దీంతో కోట్లాది మంది ప్రజలకు ఆకలిదప్పులు తప్పట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడంతో భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించిపోతున్నారని పేర్కొన్నారు. ఆదివారం ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో వందల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయిన దృశ్యాలను అఖిలేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ విఫలమయినప్పుడు ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పిస్తారు. అదేవిధంగా అసమర్థులు చేసే అసత్య ప్రచారాలను నమ్మకుండా కుంభమేళా వైఫల్యాన్ని విశ్లేషించి.. ప్రజలు సమర్థుడైన వ్యక్తికి పరిపాలనా బాధ్యతలు అప్పచెప్పాలి' అని పేర్కొన్నారు.

## నమ్మించి యువతిపై లైంగిక దాడి చేసిన ఆటోడ్రైవర్

**హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ):** పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లిహిల్స్ లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పని చేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికడాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతు న్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఉత్తరాది రాష్ట్రాకంటే అభివృద్ధి చెందటం తప్పా

**పదాని ఒకే ఎన్నిక వెనుక ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ దాని సారాంశం**
**రాష్ట్రాల హక్కులు లాక్కునేందుకు కేంద్రం యత్నం**
**దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి**
**మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం**

హైదరాబాద్: ఉత్తరాది రాష్ట్రాలకంటే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయనా కేంద్రం నిధులు విడుదల చేయడం లేదా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశం.. ఒకే ఎన్నిక నిజానికి ఒకే వ్యక్తి..ఒకే పార్టీ అనే విధానమని..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రహస్య అజెండా అదే అని రేవంత్ రెడ్డి అన్నారు. నియోజక వర్గాల పునర్విభజన మరో అంశమనీ, కుటుంబ నియంత్రణ విధానంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాది ని శిక్షిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మలయాళీ దినపత్రిక మాతృభూమి కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సిఎం ప్రసంగించారు. రాజ్యాంగం ప్ర సాదించిన గ్యారంటీలను, మన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని సిఎం ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అ నేది నినాదం మాత్రమే కాదని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం లాకోవాలని చూస్తోందని, అందుకు ప్రధాన ఉదాహరణ యుజిసిలో సంస్కరణల పేరిట విసిల నియామకాన్ని సిఎం గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఒక్కతాటిపైకి రాకుంటే ఇప్పుడున్న పార్లమెంట్ స్థానాలు కూడా జనాభా దామాషా ప్రకారం తగ్గే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు లాంటిదని అన్నారు. తెలంగాణను భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్.. విజన్ -2050, దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పనిచేయాలనే దానిపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉందని, 2035 నాటికి దానిని ఒక ట్రిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నామని వివరించారు. తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లు గా విభజించామని, 160 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్ వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉందని, చార్మినార్, హైదరా బాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి అని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్స్‌తో 100 శాతం నెట్ జీరో గా మార్పు చేయనున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, దేశంలోని ముంబాయి, ఢిల్లీ, బెంగ ళూరు, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నామన్నారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని, ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుందని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గత యాభై ఏళ్లుగా కాలుష్యం కోరల్లో చిక్కి మూసీ కనుమరుగయ్యే స్థితికి చేరిందని, తమ ప్రభుత్వం మూసీకి పూర్వ వైభవం తీసుకురావాలనుకుంటోం దన్నారు. గోదావరి నీటిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా మార్చనున్నామని, అక్కడే 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఈ నేపధ్యంలో తాము డ్రై పోర్ట్ నిర్మించనున్నామని, దానిని ఆంధ్రప్రదేశ్‌లోని సీపోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా కలుపుతామని వివరించారు. హైదరాబాద్ వృద్ధి చెందితేనే తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుందని, అభివృద్ధి మొదట నగరాలతోనే మొదలవుతుందనేది తన భావన అని, హైదరాబాద్ రైజింగ్ కావాలంటే అది వేగవంతమైన, పరిశుభ్రమైన, సుక్షితమైన అవకాశాలు కల్పించే నగరంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాము రీజనల్ రింగు రోడ్డును, రైల్వే లైను నిర్మించబోతున్నామని, ఈ రెండింటిని రేడియల్ రోడ్ల ద్వారా కలపనున్నట్లు వివరించారు. తాము ఇటీవల ఎనర్జీ పాలసీని విడుదల చేశామని, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించామని, ఈవీల అమ్మకాల్లో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో ఉందని, రాష్ట్రంలోని మూడు వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీలుగా మార్చనున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్– ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న సెమీ అర్బన్ ఏరియాను ఉత్పత్తి (మాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా మార్చబోతున్నామని, ఇది చైనా1 అనే తమ వ్యూహానికి ప్రపంచానికి సమాధానంగా నిలవనుందని అన్నారు. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉందని, వాటికి అదనంగా ఎఫ్ఎంసీజీ, రక్షణ రాకెట్స్, స్పేస్, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందు వరుసలో నిలవాలనుకుంటున్నామన్నారు. భారతదేశానికి డాటా సెంటర్ హబ్‌గా, పంప్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవనుందని తెలిపారు. దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిక్కులకు అనుసంధానమై, దక్షిణాది రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉన్న తెలంగాణ దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్ఆర్ఆర్ వెలుపల నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న గ్రామాలను మార్చాలనుకుంటున్నామని, గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తామన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం అని, దళితులు, ఓబీసీలు, గిరిజనులు, మైనారిటీలకు సామాజిక న్యాయం చేస్తామని తమ నాయకులు రాహుల్ గాంధీ అభయమిచ్చారని చెప్పారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దానిని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని, జనాభా దామాషా ప్రాతిపదికన తాము వనరులు సమకూర్చుతామన్నారు. వర్గీకరణ కోసం 30ఏళ్లుగా మాదిగ సోదరులు పోరాడుతున్నారని, వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత వర్గీకరణ చేపట్టాలని తాము ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రత్యేక శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి దాని అమలుకు తీర్మానం చేశామని, ఫిబ్రవరి 4న ఇక నుంచి తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా జరపుకోనున్నట్లు సీఎం తెలిపారు. సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ అని అభివర్ణించారు.

## బ్యాంకర్లకు సీఎం దిశానిర్దేశం

**అమరావతి, (నినాదం):** . స్వర్ణాంధ్ర విజన్–2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు.

## పవన్ కల్యాణ్ పనితీరుతో అధికారుల్లో ఆశ్చర్యం

### జగన్ 2.0పై మాట్లాడటం దండగ : జనసేన నేత సామినేని ఉదయభాను

**అమరావతి, (నినాదం):** జగన్ 2.0పై మాట్లాడటం ఒట్టి దండగ అని జనసేన నేత సామినేని ఉదయభాను మాట్లాడారు. జగన్ 2.0 వ్యాఖ్యలపై తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల16న జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జనసేన విస్తృత స్థాయి సమావేశానికి అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు వస్తారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జనసేన నేతలు సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి ఈనెల 16వ తేదీన సమావేశంలో పాల్గొంటారన్నారు. నాగబాబు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌లు ఈ సమావేశానికి అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్లీనరీ సమావేశంలో తీసుకునే నిర్ణయాలను తరువాత తాము ఆచరిస్తామన్నారు. ఈ సంసదర్భంగా సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖ పని తీరు ద్వారా దేశంలోనే ఏపీకి గుర్తింపు తెచ్చిన ఘనత పవన్ కల్యాణ్‌దని తెలిపారు. చంద్రబాబు సహకారంతో గతంలో ఎవరూ చేయని విధంగా పనులు చేసి చూపారని అన్నారు. సర్పంచ్‌లకు నిధులు ఇచ్చి వారికి ఒక గౌరవం తెచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను పట్టించుకోలేదని చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టి వారం వారం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. నేడు సర్పంచ్‌లు అందరూ పవన్ పని తీరుకు అభినందనలు చెబుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సారథ్యంలో జనసేనను ప్రజలకు మరింత చేరువ చేస్తామని అన్నారు.చాలామంది వైసీపీ నాయకులు జనసేనలోకి చేరేందుకు వస్తున్నారని తెలిపారు. తనకు ఉన్న అనుభవం, పరిచయాల ద్వారా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తన మీద పవన్ కల్యాణ్ పెట్టిన నమ్మకం నిలబెట్టేలా పని చేస్తానని చెప్పారు. కూటమి పార్టీల నేతల మధ్య ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఇద్దరు కలిసి రాష్ట్రం కోసం పని చేస్తున్నారన్నారు. కార్యకర్తల మధ్య అక్కడక్కడ అభిప్రాయ బేధాలు ఉంటే సరి చేస్తామని తెలిపారు. వైసీపీ నుంచి చాలామంది జనసేనలోకి వస్తాం అంటున్నారని చెప్పారు. ఆయా నియోజకవర్గ నాయకులతో మాట్లాడి చేరికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ చాలా కీలకమైన శాఖలకు మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు, అనుమతులు రావాల్సిన అంశాలు ఉంటాయన్నారు. అటువంటి కారణాల వల్ల కీలక ఫైల్స్ కొంత ఆలస్యం కావడం సహజమని చెప్పుకొచ్చారు. పవన్ పని తీరును చూసి అధికారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఆనాడు ప్రజారాజ్యం కోసం పని చేసిన వారు చాలామంది జనసేనలోకి వచ్చారని గుర్తుచేశారు. చిరంజీవి ఒక వేడుకలో మాట్లాడిన మాటలను వక్రీకరణ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఒకే ఆలోచనతో ప్రజలకు మంచి చేయాలని ముందుకు సాగుతున్నారన్నారు. కిరణ్ రాయల్ వ్యవహారంపై తమ పార్టీ పరంగా విచారణ జరుగుతుందన్నారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై విచారణలో వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. తనకు తెలిసి కిరణ్ రాయల్‌పై కుట్రతోనే ఈ అభియోగాలు మోపారన్నారు. త్వరలోనే అన్ని విషయాలు ప్రజలకు తెలుస్తాయని సామినేని ఉదయభాను పేర్కొన్నారు.

### ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు

## ప్రతిపక్ష హెూదా ఎందుకు?

**హైదరాబాద్, (నినాదం):** ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్– బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ – కవిత – హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

### ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ది దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్ధిదారుల కోసం తమ స్థలంలో లబ్ధిదారుడు ముగ్గు పోసుకొని సిద్దమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్ధిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

## యువతిపై లైంగిక దాడి చేసిన ఆటోడ్రైవర్

**హైదరాబాద్, (నినాదం):** పెండ్లికి సాయం చేస్తానని నమ్మించి యువతిపై ఓ డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకివెళితే.. జూబ్లీహిల్స్‌లోని ఓ బంగ్లాలో వాచ్‌మెన్ అతని కూతురు (19) ఉంటున్నారు. ఈ క్రమంలోనే అదే బంగ్లాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శివ నరసింహ అనే వ్యక్తి వాచ్ మెన్ కూతురి పెండ్లికి సాయం చేస్తానని నమ్మించాడు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి యువతి ఒంటరిగా ఉండటం చూసి ఆమె గదిలోకి వచ్చాడు. పెండ్లి టాపిక్ తీసి ఆమెను ఏమార్చి బలవంతం చేశాడు. యువతి ప్రతిఘటించడంతో దిండుతో నోరు నొక్కేసి యువతిపై డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శివ నరసింహపై లైంగికదాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఉత్తరాది రాష్ట్రాకంటే ..

మార్చనున్నామని, అక్కడే 200 ఎకరాల్లో గాంధీ సరోవర్‌ను నిర్మిస్తున్నామన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఈ నేపధ్యంలో తాము డ్రై పోర్ట్ నిర్మించనున్నామని, దానిని ఆంధ్రప్రదేశ్‌లోని సీపోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా కలుపుతామని వివరించారు. హైదరాబాద్ వృద్ధి చెందితేనే తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుందని, అభివృద్ధి మొదట నగరాలతోనే మొదలవుతుందనేది తన భావన అని, హైదరాబాద్ రైజింగ్ కావాలంటే అది వేగవంతమైన, పరిశుభ్రమైన, సుక్షితమైన అవకాశాలు కల్పించే నగరంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాము రీజనల్ రింగు రోడ్డును, రైల్వే లైను నిర్మించబోతున్నామని, ఈ రెండింటిని రేడియల్ రోడ్ల ద్వారా కలపనున్నట్లు వివరించారు. తాము ఇటీవల ఎనర్జీ పాలసీని విడుదల చేశామని, ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించామని, ఈవీల అమ్మకాల్లో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో ఉందని, రాష్ట్రంలోని మూడు వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీలుగా మార్చనున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్– ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న సెమీ అర్బన్ ఏరియాను ఉత్పత్తి (మాన్యుఫ్యాక్చరింగ్) జోన్‌గా మార్చబోతున్నామని, ఇది చైనా1 అనే తమ వ్యూహానికి ప్రపంచానికి సమాధానంగా నిలవనుందని అన్నారు. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉందని, వాటికి అదనంగా ఎఫ్ఎంసీజీ, రక్షణ రాకెట్స్, స్పేస్, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందు వరుసలో నిలవాలనుకుంటున్నామన్నారు. భారతదేశానికి డాటా సెంటర్ హబ్‌గా, పంప్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవనుందని తెలిపారు. దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిక్కులకు అనుసంధానమై, దక్షిణాది రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉన్న తెలంగాణ దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా ఉండాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్ఆర్ఆర్ వెలుపల నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న గ్రామాలను మార్చాలనుకుంటున్నామని, గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తామన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం అని, దళితులు, ఓబీసీలు, గిరిజనులు, మైనారిటీలకు సామాజిక న్యాయం చేస్తామని తమ నాయకులు రాహుల్ గాంధీ అభయమిచ్చారని చెప్పారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, దానిని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని, జనాభా దామాషా ప్రాతిపదికన తాము వనరులు సమకూర్చుతామన్నారు. వర్గీకరణ కోసం 30ఏళ్లుగా మాదిగ సోదరులు పోరాడుతున్నారని, వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత వర్గీకరణ చేపట్టాలని తాము ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రత్యేక శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి దాని అమలుకు తీర్మానం చేశామని, ఫిబ్రవరి 4న ఇక నుంచి తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా జరపుకోనున్నట్లు సీఎం తెలిపారు. సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ అని అభివర్ణించారు.

## సీఐడీ అధికారుల ఎదుట గైర్హాజరైన రాంగోపాల్ వర్మ

### సినిమా ప్రమోషనల్ వల్ల రాలేకపోతున్నానని వివరణ

**అమరావతి, (నినాదం):** గుంటూరు సీఐడీ అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరపున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై సీఐడీ అధికారులు ఎలా స్పందిస్తారనే ఆసక్తి నెలకొంది. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాపై సీఐడీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా ఉందని ఆర్జీవీపై ఫిర్యాదులో పేర్కొన్నారు.

సంపాదకీయం

## పేద ప్రజల పెన్నిధి,మాజీ పార్లమెంట్ సభ్యులు, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు తరిమెల నాగిరెడ్డి

(ఫిబ్రవరి 11 న జయంతి సందర్భంగా )

తరిమెల నాగిరెడ్డి ఫిబ్రవరి 11, 1917 న జన్మించారు. ఆంధ్ర ప్రదేశ్ చెందిన కమ్యూనిస్టు నాయకులలో ఒకడు. ఆయనను అందరూ టి.ఎన్ అని పిలిచేవారు.అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11, 1917 న రైతు కుటుంబములో జన్మించాడు.పాఠశాల రోజుల నుండే సమాజములోని అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లక్షణాలు కనబరిచాడు. మద్రాసులోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో తన జాతీయతా భావాల కారణంగా కళాశాల యాజామాన్యానికి, ఆచార్యులతో నాగిరెడ్డికి పడక పోయేది.లయోలా కళాశాల యాజమాన్యము నాగిరెడ్డికి జవహర్ లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుకూ, రామస్వామి ముదలియారుకు, సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల ప్రచారములో పాల్గొన్నందుకు, వ్యాసరచనా పోటీలలో మహమ్మద్ బిన్ తుగ్లక్‌ను ప్రశంసించినందుకు, అనేకసార్లు జరిమానా విధించింది.నాగిరెడ్డి లయోలా కళాశాల తరువాత వారణాసి, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించాడు.

వారణాసిలో ఉన్న నాలుగేళ్ళలో నాగిరెడ్డి కమలాదేవి ఛటోపాధ్యాయ, జయప్రకాశ్ నారాయణ్,అచ్యుత్ పట్వర్ధన్ వంటి వారిచే ప్రభావితుడయ్యాడు. కమ్యూనిజం, మార్క్సిజంతో ఈయనకు వారణాసిలోనే పరిచయమయ్యింది. రష్యన్ విప్లవము, స్టాలిన్ నాయకత్వము గురించి విస్తృతముగా చదివి, భారతదేశములో కూడా మార్క్సిజాన్ని అమలుచేయవచ్చని నమ్మటం ప్రారంభించాడు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉపకులపతిని నిలదీశారు. మహాత్మాగాంధీకి అది తెలిసి తరిమెల నాగిరెడ్డి వైస్ ఛాన్సలర్‌కి క్షమాపణలు చెప్పాలని ఉత్తరం రాశారు. నాగిరెడ్డి అందుకు ఒప్పుకోలేదు. తిరస్కరించారు.

నాగిరెడ్డి తన ప్రభుత్వ వ్యతిరేక రాజకీయకలాపల వల్ల అనేకమార్లు జైలుకు వెళ్లాడు. 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అన్న పుస్తకం వ్రాసి ప్రభుత్వము యొక్క ఆగ్రహానికి గురై జైలుకు వెళ్ళాడు. తిరుచిరాపల్లి జైలునుండి విడుదల కాగానే మరలా 1941లో భారతీయ రక్షణ చట్టము కింద అరెస్టయ్యాడు. 1946లో ప్రకాశం ఆర్డినెన్సు కింద అరెస్టయ్యి 1947లో విడుదల చేయబడ్డాడు.1952లో నాగిరెడ్డి మద్రాసు శాసనసభకు సి.పి.ఐ అభ్యర్థిగా అనంతపురం నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు. జైలులో ఉండి కూడా, ప్రముఖ కాంగ్రేసు నాయకుడు, తన బావ అయిన నీలం సంజీవరెడ్డిపై విజయం సాధించి సంచలనం సృష్టించాడు. 1955లో కొత్తగా ఏర్పడిన పుట్లూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేసి తరిమెల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయాడు. 1957లో అనంతపురం లోక్‌సభ నియోజకవర్గం నుండి 2వ లోక్‌సభకు ఎన్నికయ్యాడు. తిరిగి 1962లో పుట్లూరు నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సి.పి.ఐ అభ్యర్థిగా పోటీచేసి తరిమెల రామచంద్రారెడ్డి ని ఓడించి ఎన్నికైనాడు. 1967లో నియోజకవర్గాల పునర్విభజనలో పుట్లూరు నియోజకవర్గం రద్దుకాగా, సి.పి.ఐ (ఎం) అభ్యర్థిగా అనంతపురం నియోజకవర్గం నుండి మూడో పర్యాయం శాసనసభకు ఎన్నికయ్యాడు. 1969లో మార్చి నెలలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేశారు.1968లో నాగిరెడ్డి సి.పి.ఐ (ఎం) నుండి విడిపోయి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిష్ట్ రెవల్యూషనరీస్ (ఎ.పి.సి.సి.ఆర్) – ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీని స్థాపించాడు. సి.పి.ఐ (ఎం) కార్యకర్తలను కొత్తపార్టీలోకి ఆకర్షించడంలో సఫలం అయ్యాడు. కొద్దికాలం ఎ.పి.సి.సి.ఆర్ అఖిల భారత కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీలో కలసివుంది. రెడ్డి 1976లో తను మరణించేదాకా ఎ.పి.సి.సి.ఆర్ నాయకునిగా కొనసాగాడు.నాగిరెడ్డి రచనలలో ముఖ్యమైనది ఇండియా మార్ట్‌గేజ్‌డ్ (తాకట్టులో భారతదేశం). నాగిరెడ్డి 1976, జులై 28న మరణించారు.నేటి రాజకీయ నాయకులకి వారి జీవితం ఆదర్శంకావాలి.అసలు సిసలు అయిన రాజకీయ నాయకుడిగా తెలుగు రాష్ట్రాల ప్రజలలో చిరస్థాయిగా నిలిచి పోయి వుంటారు.వారి జయంతి సందర్భంగా వారిని తలుచుకొని వారి సేవలను స్మరించుకుందా%శీ .

**కామిడి సతీష్ రెడ్డి,జడలపేట ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**
**(ఫిబ్రవరి 11 న ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకులు,రాజకీయ వేత్త తరి మెల నాగిరెడ్డిగారి జయంతి సందర్భంగా)**
**9848445134**

# ఏకాత్మతా మానవవాద సిద్ధాంత కర్త దీన్ దయాళ్



కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది.1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎం.ఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖింపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# గీత కార్మికుల బతుకులకు భరోసాయేది?

త్రేతా యుగం నుండి దేవతలు సైతం కల్లును సూర పానకంగా స్వీకరించి ఆనందాన్ని వ్యక్తీకరించి తన్మయత్వాన్ని పొందేవారు. సమాజంలో ప్రతి రంగంలో రోజురోజుకి ఎన్నో మార్పులు చోటుచేసుకుని నవ శకానికి నాంది పలుకుతుంటే ఒక గీత కార్మికుల బతుకుల్లో మాత్రం మార్పు లేకపోవడం బాధాకరం. పాలకులు మరియు ప్రభుత్వాలు మారినా గీత కార్మికుల జీవన విధానంలో విలక్షణమైన మార్పులు రావడం లేదు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకు పోరాటమే భవితగా ముందుకు సాగుతున్న ఈ జాతికి భరసో నిచ్చే వారేవరు? కుటుంబ బాధ్యతలే పరమావధిగా బాధలు ఎన్ని ఉన్నా భరిస్తూ కులవృత్తిని నమ్ముకున్న ఈ కష్టజీవులను ఆదరించే దిక్కేవరు? తరాలు మారుతున్న గీతకార్మికుల తలరాతలు మారడంలేదనడానికి ఎన్నో సంఘటనలు మన ముందు కదలాడుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని వీరి జీవితాలు ప్రతిక్షణం కత్తిమీద సాము లాంటివి. ఆత్మగౌరవం తోడుగా ధైర్యమే దోస్తీగా కులవృత్తి జీవన భృతిగా సాగుతున్న వీరి బతుకులకు రక్షణ కరువైందని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో స్వార్థపూరిత ఆలోచనలతో, అవసరానికి వాడుకునే ఆట బొమ్మల మాదిరిగా చూస్తూ గీత కార్మికుల ఓట్ల కొరకు పాకులాడే పాలకులు తప్ప గౌడన్నల సంక్షేమానికి దారి చూపేవారు కానరారు.జీవోల పేర్లతో సర్క్యులర్ల సాకుతో కాలక్రమమైన గీత వృత్తి ఉనికిని దూరం చేస్తున్నారే తప్ప వృత్తి పరిరక్షణకు ఉపాధి కల్పనకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు అనడంలో సందేహం లేదని చెప్పవచ్చు. అధికారుల మరియు పాలకుల అండతో అగ్రవర్ణాల ఆగడాలతో అమాయకపు గీత కార్మికుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకునే నాథుడే లేడు. వివిధ కార్యక్రమాల పేర్లతో వృత్తి పరిరక్షణ ప్రచారం పేరుతో తాటి ,ఈతవనాలు పెంచుతామని చెప్తూనే వాటి పర్యవేక్షణ బాధ్యతను గాలికి వదిలేసి గీత కార్మికుల పట్ల పాలకులు నిర్లక్ష్యపు వైఖరిని ప్రదర్శిస్తున్నారు. పంట భూముల్లో ఉన్న తాటి, ఈత చెట్లను కొంత రుసుము చెల్లించి తొలగించుకోవచ్చనే నిబంధన గౌడన్న జీవనోపాధికి బీటలు పారేలా చేస్తుంది. ప్రమాదవశాత్తు తాటిపై నుండి పడి దుర్మరణం చెందిన గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియో మంజూరు విషయంలో కూడా నిమ్మకు నిరెత్తినట్లు ఉండటమే చేస్తుంది. సంవత్సరాలు గడుస్తున్న కుటుంబంలో ఎవరి తోడు లేక బాధ్యతమైన వ్యక్తి లేక ఎంతో మంది గీత కార్మికుల కుటుంబాలకు ఇప్పటివరకు కూడా ఎక్స్ గ్రేషియా రాకపోవడం దురదృష్టకరం. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న ఈత, తాటి వనాలకు రక్షణ దిక్కులేదు కానీ కొత్త వనాల పెంపు కార్యక్రమాలు రూపొందించడం హాస్యాస్పదం అని చెప్పవచ్చు. దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం ఎక్స్ గ్రేషియా మంజూరు చేస్తే ఇప్పటివరకు బాధిత గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇచ్చిన పాపాన పోలేదు. నిర్లక్ష్యపు నీడలు వెంటాడుతూ నిరుపేద గౌడన్నల జీవితాలు అగమ్యగోచరంగా మారిన ప్రభుత్వాల మనసు మాత్రం మారడం లేదు. బడుగు బలహీన వర్గాల్లో అధిక జనాభా కలిగిన గీత కార్మికుల సంక్షేమానికి ఒక ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించి గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. గీతకార్మికుల కుటుంబంలో ఉన్న యువతకు ఉపాధి కల్పనకై తాడి టాపర్ బోర్డు ఏర్పాటు చేసి తాటి ఈత సంబంధిత పదార్థాల ఉత్పత్తిని చేపట్టాలి. ప్రకృతి సిద్ధంగా సహజంగా లభించే కల్లును మార్కెట్లో అందుబాటులో ఉంచి వాణిజ్య పరిశ్రమగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలి. తాటి ఈత ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసి గీత కార్మికుల జీవనోపాధికి పటిష్టమైన కార్యక్రమాలు, పథకాలు రూపొందించాలి.వృద్ధులైన గీత కార్మికులకు తగిన మొత్తంలో పింఛన్లు ఇవ్వాలి. తాటి ఈత వనాల పెంపకానికి సంబంధించి మరుగుజ్జు రకానికి చెందిన రకాలపై దృష్టి సారించాలి. ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై పడి మరణించే పరిస్థితిని రూపు మాపడానికి నిర్ణయాత్మక ఆలోచనతో తాడిచెట్టు ఎక్కే యంత్రాలను ప్రభుత్వం తీసుకురావడం జరిగింది కానీ వాటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర మొత్తంలో ఉన్న గీత కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలి. పూర్తిస్థాయిలో అన్ని గ్రామాలకు సేఫ్టీ మోకులను అందించాలా ప్రణాళికలు చేసి నిర్మాణాత్మకమైన శిక్షణ శిక్షణ ఏర్పాటు చేయాలి.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి టీవీఎస్ మోపెడ్లు కొనుగోలు చేసి ఇవ్వాలి. కుటుంబాలు గడవడం కష్టంగా మారి ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ కుల వృత్తినే నమ్ముకుని జీవిస్తూన్న,ఎండిన తాటి, ఈత వనాలతో కల్లు రాక నానా ఇబ్బందులు పడుతున్నా గీత కార్మికులకు గౌడ స్వయం ఉపాధి సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించాలి.

బెల్టు షాపుల దెబ్బకు కల్లు అమ్ముడుపోక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా పరిస్థితులను పాలకులు ఆలోచన చేయాలి.కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గీత కార్మికుల సంక్షేమానికై ఒక్కనూతన పథకం కూడా అమలు చేయడం లేదని గౌడన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నో ఏళ్లుగా గీత వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నా,

గీత కార్మికులు చస్తే తప్ప బతకడానికి పథకాలు ఏమి లేవు. తాటి చెట్లు ఎక్కి కల్లు గీసుకునే గీత కార్మికులు ప్రమాదవశాత్తు పడి మరణిస్తే, శాశ్వత అంగ వైకల్యం పొందిన వారికి ప్రభుత్వం రూ. 5లక్షల బీమా నుండి 10 లక్షల వరకు వర్తింపజేయాలి .గీతవృత్తిని అభివృద్ధి చేసేందుకు సబ్సిడీ పథకాలు రూపొందించడంలో ప్రభుత్వం గౌడ కులస్తులను విస్మరించే పరిస్థితి మారాలి.

మొదటి నుంచి గౌడ జాతిపై చిన్న చూపుతో ప్రభుత్వం గీతకార్మికులపై వివక్ష చూపుతుంది.ఇప్పటికైనా పాలకులు గౌడన్న బతుకులకు భరోసా నిచ్చే కార్యక్రమాలు రూపొందించాలి.

**వంశీకృష్ణ గౌడ్ బండి**
**రాష్ట్ర యూత్ కార్యదర్శి**
**సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం**
**9550837962**

## అజరామరం ఆ గానం

### ఫిబ్రవరి 11... ఘంటసాల వర్ధంతి



భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, ఆమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుదే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### బహుముఖ ప్రజ్ఞాశాలి

# రావి కొండల రావు

### ఫిబ్రవరి 11...రావి కొండల రావు జయంతి



ప్రముఖ సీనియర్ నటుడు, రచయిత, దర్శక నిర్మాత, సాహితీవేత్త, పాత్రికేయుడు రావి కొండలరావు. సినిమా రచనలే కాకుండా ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, జ్యోతి, రచన, యువ, ఉదయం, పుస్తకం, విపుల మొదలైన వివిధ పత్రికలలో రచనలు చేశారు. హాస్య రచయితగా గుర్తింపు పొందాడు. సుకుమార్ అనే కలంపేరుతో కూడా కొన్ని రచనలు చేశారు. ఆయన 1932, ఫిబ్రవరి 11న సామర్లకోటలో జన్మించారు. తండ్రి పోస్టుమాస్టరు పదవీ విరమణ తర్వాత శ్రీకాకుళంలో స్థిరపడ్డారు. వీరి పూర్వీకులు శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు కావడంతో వీరు తండ్రి పదవీ విరమణ తర్వాత స్థిరపడ్డారు. కాకినాడలో మద్రాసు ఆనందవాణి పత్రికలో సబ్‌ఎడిటర్ గా చేశారు. కొన్నాళ్ళు రమణ గారింట్లో ఉన్నారు. కొన్నాళ్ళు కేరళ వెళ్ళి, ఒక మలయాళం సినిమాకు డబ్బింగ్ డైలాగులు రాశారు. నరసరాజుగారి సిఫార్సు ద్వారా కొండలరావుకు పొన్నలూరి బ్రదర్స్‌వారి సినీ సంస్థలో స్టోరీ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వచ్చింది. కామేశ్వరరావు సిఫార్సుతో శోభ సినిమాలో కొండలరావు సినీ నటుడుగా తొలిసారి కనబడ్డారు. ఆయనకు రాధాకుమారితో వివాహం అయింది. ఇద్దరూ తమిళ సినిమాలకు డబ్బింగ్ చెప్పేవారు. సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా అవస్థలు పడేకంటే వేషాలే వెయ్యరాదా అని ముళ్ళపూడి వెంకటరమణ అనేవారట. ఆదుర్తి సుబ్బారావు తీసిన 'దాగుడు మూతలు' సినిమాలో డాక్టరు వేషం లభించింది. విజయచిత్ర సినీ మాసపత్రికలో ఎడిటర్‌గా చేశారు. రాధాకుమారి జన్మించినది విజయనగరంలో. ముందు 'ముగ్గురు వీరులు' సినిమాలో ఆమె డబ్బింగ్ చెప్పింది. కొండలరావు ఇంట్లోనే ఆమె తన తండ్రిగారితో వుండేది. అభిరుచులూ, వ్యాపకాలూ ఒకటే కావడంతో కొండలరావు, రాధాకుమారి ప్రేమించుకుని వివాహం చేసుకున్నారు. ఆమె తొలి చిత్రం తేనె మనసులు. 1958 నుండి 2008 వరకు సినిమాలలో విభిన్న పాత్రలు పోషించి, ఒక ఇమేజ్ ను సొంతం చేసుకొన్నారు. అలాగే నీతిచంద్రిక, హ్యామరథం (రెండు భాగాలు), మల్లీశ్వరి (సినిమా నవల), రావి కొండలరావు నాటికలు, రావి కొండలరావు కథలు, నాగావళి నుంచి మంజీర వరకు తదితర పుస్తకాలు రచించారు. రాష్ట్ర ప్రభుత్వ తామ్ర నంది పురస్కారం, 2004 సంవత్సరానికి అ.జో–వి.భొ. కందాళం ఫౌండేషన్ వారిచే జీవిత సాఫల్య పురస్కారం లభించాయి. జులై 28, 2020న 88ఏళ్ళ వయస్సులో తుది శ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## నేటి యువతులను సైన్స్-టెక్నాలజీ కోర్సుల వైపు ప్రోత్సహించలేమా !

**(11 ఫిబ్రవరి "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం" సందర్భంగా)**

నేటి అత్యాధునిక డిజిటల్–ఏఐ యుగంలో యువత అవకాశాలకు హద్దులు లేకుండా పోతున్నాయి. సైన్స్, టెక్నాలజీ రంగాలు కొత్తపుంతలు తొక్కుతూ భూమిని కుగ్రామంగా మార్చి వేశాయి. నేటి విద్యావంతులు, వృత్తిపరమైన నిపుణులు, టెక్నోక్రాట్లు దినదినం నూతన ఆవిష్కరణలు, విలక్షణ ఆలోచనలతో సరి కొత్త ప్రపంచాన్ని రుచి చూపిస్తున్నారు. సైన్స్–టెక్నాలజీ రంగాల్లో పురుషులు, కళాశాల యువకులు మాత్రమే అధికంగా ఉండడం, మహిళలు/బాలికల సంఖ్య అతి తక్కువగా ఉండడంతో శాస్త్రసాంకేతిక రంగాల్లో జరగవలసిన ప్రగతి నమోదు కావడం లేదు. ప్రకృతిలో సగం అయిన మహిళాశక్తియుక్తులను కూడా ఈ రంగంలో వినియోగిస్తే సత్వర సత్ఫలితాలు వస్తాయని గమనించాలి. నేడు విద్యాలయాల్లో సైన్స్–టెక్నాలజీ విద్యను అభ్యసించే బాలికలు, యువతుల సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. సైన్స్–టెక్నాలజీలో 33 – 35 శాతం మాత్రమే మహిళలు:

ప్రపంచ తొలి మహిళా నోబెల్ పురస్కార గ్రహీత మేడమ్ క్యూరీ, రసాయనశాస్త్రంలో తొలి డాక్టరేట్ పొంది భారతీయ పరిశోధకురాలు అసిమా చటర్జీ లాంటి కొందరు మహిళలు సైన్స్ లోతులను చూసి తమ వంతు పరిశోధన ఫలితాలను ప్రపంచానికి అందించడం చూసాం. మేడమ్ క్యూరీ రెండు నోబెల్ బహుమతులను పొందిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు. సైన్స్ రంగంలో వెలుగొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి ప్రపంచ వనితలు సైన్స్ రంగాన్ని ఎంచుకొని మహోన్నత శిఖరాలను తాకే విధంగా తమ వైజ్ఞానిక పరిణతిని ప్రదర్శించాలనే సందేశం ఇవ్వడానికి, నేటి బాలికలు/యువతులను సైన్స్ వైపు ఆకర్షించడానికి ఐరాస–యూనిసెఫ్ చొరవతో 2015 నుంచి ప్రతి ఏట "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవాన్ని" పాటించడం కొనసాగుతున్నది. పాఠశాలలో బాలికలు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు, తల్లితండ్రులు, పౌర సమాజం, శాస్త్ర సాంకేతిక శాస్త్రజ్ఞుల సంఘాలు, ప్రభుత్వాలు, సంబంధిత వర్గాలు ఐక్యతతో నడుంబించి బాలికలు/యువతుల దృష్టిని "స్టెమ్- ఎస్‌టిఈఎం"- సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమాటిక్స్ రంగాల వైపు మరల్చే ప్రయత్నాలు చురుకుగా చేయడం ద్వారా మరింత వేగంగా వైజ్ఞానిక పరిశోధన ప్రగతి నమోదు అవుతుందని ప్రచారం చేయడం జరగాలి. నేడు 33 శాస్త్రం మహిళా శాస్త్రజ్ఞులు, 35 శాతం బాలికలు/యువతులు స్టెమ్ రంగంలో కొనసాగుతున్నారని, దీనిని 50 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని పురుషాధిక్య సమాజం బేషరతుగా ఒప్పుకోవాలి.

సైన్స్–టెక్నాలజీ రంగంలో 'ఆమె' నైపుణ్య గళం విందాం:

సైన్స్–టెక్నాలజీ (స్టెమ్) రంగంలో లింగ సమానత్వ సాధన సాకారం కావడానికి కావలసిన ప్రచారం, తగు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రతి ఏట11 ఫిబ్రవరిన "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం" నిర్వహిస్తున్నారు. 2025 నిర్వహిస్తున్న 'సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం' ఇతివృత్తంగా "సైన్స్–టెక్నాలజీ రంగా తలుపులు తెరిచి 'ఆమె' గళం విందాం" అనే అంశాన్ని తీసుకొని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. 1901 నుంచి 2024 వరకు 1,012 మంది శాస్త్రజ్ఞులు నోబెల్ బహుమతులను పొందగా, అందులో 64 మంది మాత్రమే మహిళా శాస్త్రవేత్తలు ఉండడం విచారకరం. ఇప్పటి వరకు సైన్స్ రంగాల్లో 976 (28 సంస్థలు అదనం) మంది సైంటిస్టులు నోబెల్ బహుమతులు పొందగా, అందులో 25 మంది మాత్రమే మహిళలు ఉండడం గమనార్హం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# పవన్‌కల్యాణ్ పనితీరుతో అధికారుల్లో ఆశ్చర్యం

- కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి
- జగన్ 2.0పై మాట్లాడటం దండగ
- జనసేన నేత సామినేని ఉదయభాను



**అమరావతి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** జగన్ 2.0పై మాట్లాడటం ఒట్టి దండగ అని జనసేన నేత సామినేని ఉదయభాను మాట్లాడారు. జగన్ 2.0 వ్యాఖ్యలపై తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల16న జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జనసేన విస్తృత స్థాయి సమావేశానికి అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు వస్తారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జనసేన నేతలు సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి ఈనెల 16వ తేదీన సమావేశంలో పాల్గొంటారన్నారు. నాగబాబు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌లు ఈ సమావేశానికి అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్లీనరీ సమావేశంలో తీసుకునే నిర్ణయాలను తరువాత తాము ఆచరిస్తామన్నారు. ఈ సంసదర్భంగా సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖ పని తీరు ద్వారా దేశంలోనే ఏపీకి గుర్తింపు తెచ్చిన ఘనత పవన్ కల్యాణ్‌దని తెలిపారు. చంద్రబాబు సహకారంతో గతంలో ఎవరూ చేయని విధంగా పనులు చేసి చూపారని అన్నారు. సర్పంచ్‌లకు నిధులు ఇచ్చి వారికి ఒక గౌరవం తెచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను పట్టించుకోలేదని చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టి వారం వారం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. నేడు సర్పంచ్‌లు అందరూ పవన్ పని తీరుకు అభినందనలు చెబుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సారథ్యంలో జనసేనను ప్రజలకు మరింత చేరువ చేస్తామని అన్నారు.చాలామంది వైసీపీ నాయకులు జనసేనలోకి చేరేందుకు వస్తున్నారని తెలిపారు. తనకు ఉన్న అనుభవం, పరిచయాల ద్వారా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తన మీద పవన్ కల్యాణ్ పెట్టిన నమ్మకం నిలబెట్టేలా పని చేస్తానని చెప్పారు. కూటమి పార్టీల నేతల మధ్య ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఇద్దరు కలిసి రాష్ట్రం కోసం పని చేస్తున్నారన్నారు. కార్యకర్తల మధ్య అక్కడక్కడ అభిప్రాయ బేధాలు ఉంటే సరి చేస్తామని తెలిపారు. వైసీపీ నుంచి చాలామంది జనసేనలోకి వస్తాం అంటున్నారని చెప్పారు. ఆయా నియోజకవర్గ నాయకులతో మాట్లాడి చేరికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ చాలా కీలకమైన శాఖలకు మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు, అనుమతులు రావాల్సిన అంశాలు ఉంటాయన్నారు. అటువంటి కారణాల వల్ల కీలక ఫైల్స్ కొంత ఆలస్యం కావడం సహజమని చెప్పుకొచ్చారు. పవన్ పని తీరును చూసి అధికారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఆనాడు ప్రజారాజ్యం కోసం పని చేసిన వారు చాలామంది జనసేనలోకి వచ్చారని గుర్తుచేశారు. చిరంజీవి ఒక వేడుకలో మాట్లాడిన మాటలను వక్రీకరణ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఒకే ఆలోచనతో ప్రజలకు మంచి చేయాలని ముందుకు సాగుతున్నారన్నారు. కిరణ్ రాయల్ వ్యవహారంపై తమ పార్టీ పరంగా విచారణ జరుగుతుందన్నారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై విచారణలో వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. తనకు తెలిసి కిరణ్ రాయల్‌పై కుట్రతోనే ఈ అభియోగాలు మోపారన్నారు. త్వరలోనే అన్ని విషయాలు ప్రజలకు తెలుస్తాయని సామినేని ఉదయభాను పేర్కొన్నారు.

**RELIGARE HOUSING DEVELOPMENT FINANCE CORPORATION LTD.** RELIGARE HOME LOANS
**Regd. Off.:** 1407, 14th Floor, Chiranjiv Tower, 43, Nehru Place, New Delhi 110019
**Corporate Office :** 8th Floor, Max House Block A, Dr Jha Marg, Okhla Phase 3, Okhla Industrial Estate, New Delhi-110020.
CIN No: U74899DL1993PLC054259, website: www.religarehomeloans.com

**POSSESSION NOTICE [(Appendix IV) Rule 8(1)]**

Whereas the undersigned being the Authorized officer of **M/s Religare Housing Development Finance Corporation Ltd (RHDFCL), a Housing Finance Company registered with National Housing Bank (fully owned by Reserve Bank of India)** under the provision of the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 (54 OF 2002) (hereinafter referred to as "RHDFCL") and in exercise of the powers conferred under Section 13(12) read with Rule 3 of the Security Interest (Enforcement) Rule, 2002 issued a Demand Notice dated **28-10-2024** calling upon, **GEDALA KOTIBABU S/O SATYAM GEDALA AND GEDALA NAGAMAN W/O GEDALA KOTIBABU BOTH R/O-H.NO. 0-0, EGUVAVEEDHI, VENKATARAMANAPETA, SRUNGAVARAPUKOTA, S KOTA,NEAR VINAYAK TEMPLE, VIZIANAGARAM (AP.) 535145 ALSO AT:- D.NO.2-29A, ASSESSMENT NO.121, CURRENT CONNECTION SERVICE NO. 74, SITUATED AT VENKATARAMANA AREA, SRUNGAVARAPUKOTA SRO, VIZIANAGARAM (A.P.) - 535145. ("The Borrower" & The Co-Borrower)** to repay the amount mentioned in the notice being **Rs.10,26,150/-** along with interest from **10.10.2024** within 60 days from the date of receipt of the said notice.

"The borrower having failed to repay the amount, notice is hereby given to the borrower and the public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him under sub-section (4) of section 13 of Act read with rule 8 of the Security Interest Enforcement) Rules, 2002 on this the **5thday of February, 2025**.

The borrower in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of "RHDFCL" for an amount **Rs.10,26,150 /- (Rupees Ten Lakh Twenty Six Thousand One Hundred Fifty Only)** and interest other charges thereon **10.10.2024**.

"The borrower's attention is invited to provisions of sub-section (8) of section 13 of the Act, If the borrower clears the dues of the "RHDFCL" together with all costs, charges and expenses incurred, at any time before the date fixed for sale or transfer, the secured assets shall not be sold or transferred by "RHDFCL" and no further step shall be taken by "RHDFCL" for transfer or sale of the secured assets.

**SCHEDULE OF PROPERTY**

All That Piece And Parcel of Property Measuring Extent of 201.66 Sq. Yads. Or 169.39 Sq. Mts. Together With Ac Sheets House Measuring 1089 S. Ft. Bearing D. No. 2-29A Assessment No. 121, Current Connection Service No. 74, Covered By Survey No. 179 Kotturu, Village, Situated At Venkataramana Area, Within The Limits of Srungavarapukota Sro Vizianagaram Joint Sub Registrar **Bounded as follows:-** East: Vacant Site of Ulli Chinna Apparao, South: Panchayati Road, West: Rcc House of Bommuluri Ramachandara Rao, North: Compound Wall of Vinnakota Jogarao, **Site Measuring:** East To West : 33 Feet Or 10.06 Mts., North To South: 55 Feet Or 16.77 Mts., **Rice And Flore Mill Measurements:** East To West: 33 Feet Or 10.06 Mts. North To South: 33 Feet Or 10.06 Mts

**Place : Andhra Pradesh** **Authorised Officer**
**Date : 05/02/2025** **M/s Religare Housing Development Finance Corporation Ltd.**

## పవన్‌కల్యాణ్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ ట్వీట్

- ధన్యవాదాలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే పవన్ త్వరగా కోలుకోవాలని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అయితే దీనిపై స్పందిస్తూ పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌కు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీరు నాపై చూపిన సానుభూతి, విషెస్, మీ మాటలు నాకు అపారమైన శక్తినిచ్చాయి" అని పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కాగా ఇటీవల పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తోపాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశానికి కూడా పవన్ కల్యాణ్ హాజరు కాలేదని సమాచారం. పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జనసైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు.

## కల్తీ నెయ్యిపై దూకుడు పెంచిన సీట్‌బృందం

- మరి కొందరి అరెస్టుకు రంగం సిద్ధం



**అమరావతి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** తిరుమల లడ్డు తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో సిట్ బృందం దూకుడు పెంచింది. మరికొందరు కీలక వ్యక్తుల ప్రమేయంపై సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ ఆరా తీస్తోంది. గత రాత్రి అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను తమ కస్టడీకి ఇవ్వాలని తిరుపతి కోర్టులో సిట్ టీం పిటిషన్లు దాఖలు చేసింది. బోలె బాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈఓ అపూర్వ విజయకాంత్ చావ్లా, ఏఆర్ డెయిరీ ఎండీరాజు రాజశేఖరన్‌లను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నలుగురిని 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ ఆధ్వర్యంలోని సీట్ టీమ్ కోరింది. తదనంతర దర్యాప్తులో ఎటువంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి అనే అంశంపై సీట్ బృందం సమావేశమైంది. దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీబీఐ బాస్ అనుమతి తీసుకున్న వెంటనే రేపో మాపో మరికొంతమంది కీలక వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇప్పించడం వెనుక ఉన్న వ్యక్తులు సమాచారాన్ని సిట్ బృందం తెలుసుకుంది. టీటీడీ గత పాలకవర్గంలోని కీలక వ్యక్తులు ఒకరిద్దరు ఏఆర్ డెయిరీ పేరు సిఫార్సు చేశారని సీట్‌కు కీలక సమాచారం అందింది.

## అర్చకులు రంగరాజన్‌పై దాడి కలిచివేసింది

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## 'గత ప్రభుత్వ పాలనలో పేదలకు వైద్యం దూరం'..

- మంత్రి నిమ్మల సంచలన వ్యాఖ్యలు



**పాలకొల్లు, ఫిబ్రవరి10 (నినాదం న్యూస్):** జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దుచేసి పేదలకు వైద్యాన్ని దూరం చేయగా నేడు చంద్రబాబు మానవత్వంతో మళ్లీ పునరుద్ధరించి అనుకుంటున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లోని కార్యాలయంలో నియోజకవర్గంలోని పదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.12 లక్షలు మంజూరు చెక్కులను కూటమి నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి మంత్రి రామానాయుడు అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం కోసం దరఖాస్తులు ఇస్తే కాలవలు, మురుగుబోదుల వెంబడి కనిపించేవని నేడు దరఖాస్తు ఇస్తే చాలు పిలిచి కూటమి ప్రభుత్వం సాయం అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజలకు నాటి జగన్ కు, వైసీపీ నాయకులకు సేవ చేయాలనే తపన లేదన్నారు. ఒక్కసారి ఛాన్స్ ఇస్తేనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ను రాజకీయాల నుంచి పూర్తిగా తరిమి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఉన్నమట్ల కబర్ధి, బోనం చినబాబు, పాలవలస తులసీరావు, రుద్రరాజు సత్యనారాయణరాజు, బొప్పన హరి కిషోర్, ఆరిమిల్లి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి రాజకీయాలకు పనికిరారు..

- మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మెగాస్టార్ చిరంజీవి రాజకీయాలకు పనికిరారు అని హాట్ కామెంట్ చేశారు. ప్రజారాజ్యం పార్టీ రూపాంతరం చెంది జనసేనగా మారిందని చేసిన వ్యాఖ్యల్లో అర్థమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజారాజ్యం లాగే జనసేన)ను కూడా బీజేపీలో విలీనం చేస్తారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తిరుమల కల్తీ నెయ్యి టెండర్లలో అవకతవకలపైనా మాట్లాడారు. జంతువుల కొవ్వు కలిసిందని గానీ, కల్తీ జరిగిందని గానీ ఎలాంటి ఆధారాలు లేవు.. పరిశుభ్రతకు, తిరుపతి ప్రసాదాలు మారు పేరు అని అన్నారు. రాజకీయ లబ్ధి పొందాలని.. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబు అసత్య ప్రచారాలు చేశారు. దేవుడ్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాలని చంద్రబాబు కుట్ర చేశారని ఆరోపించారు. అయితే, తిరుపతి లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు వాడారని ఒక్క చంద్రబాబే కాదు పవన్ కల్యాణ్ అనవసర ఆరోపణలు చేశారని అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరాకు ఒక పద్ధతి ఉంటుందన్నారు. జగన్ హయాంలో టెస్టుల్లో ఫెయిల్ అయిన ట్యాంకర్లను వెనక్కి పంపారని మాజీ మంత్రి అంబటి చెప్పుకొచ్చారు. కాగా, టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్‌సేన్ ప్రధాన పాత్రలో వస్తోన్న సినిమా లైలా. ఈ సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌ను ఆదివారం హైదరాబాద్ వేదికగా నిర్వహించారు. దీనికి చీఫ్ గెస్ట్‌గా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ.. 'జై జనసేన.. ప్రజారాజ్యం మారిపోయింది. ప్రజారాజ్యం రూపాంతరం చెందింది జనసేనగా మారింది. నేను చాలా సంతోషంగాఉన్నాను' అని చిరంజీవి వ్యాఖ్యానించారు. అయితే, జనసే పార్టీ స్థాపించి పదేళ్లు దాటిన తరువాత చిరంజీవి మొదటిసారి బహిరంగంగా జైజనసేన అనడం కొత్త చర్చకు దారితీస్తోంది. మొత్తానికి మెగా ఫ్యాన్స్ మాత్రం ఫుల్ ఖుషీలో ఉన్నారు.


## శివరాత్రి ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి10 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం శ్రీకాళహస్తిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించడానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, దేవస్థానం ఈవో బాపిరెడ్డి, అధికారులు, వేద పండితులు మంగళగిరికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్ల గురించి సమీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి ఆయనను ఆహ్వానించారు.

## రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు..

- బ్యాంకర్లకు చంద్రబాబు కీలక ఆదేశాలు



**అమరావతి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఆర్థిక నష్టాలతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే రైతు ఆత్మహత్యలను నివారించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. బ్యాంకులు ద్వారా రుణాలు ఇప్పించి అండగా నిలవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతిలో ఎస్ఎల్బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు బ్యాంకుల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు.

## సీఐడీ అధికారుల ఎదుట రాంగోపాల్ వర్మ గైర్హాజర్

- సినిమా ప్రమోషనల్ వల్ల రాలేకపోతున్నానని వివరణ



**అమరావతి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** గుంటూరు సీఐడీ అధికారుల ఎదుట విచారణకు డైరెక్టర్ రాంగోపాల్ వర్మ గైర్హాజరయ్యారు. సోమవారం విచారణకు రావాల్సిందిగా ఆర్జీవీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. అయితే తాను సినిమా ప్రమోషన్‌లో ఉన్నందున విచారణకు రాలేనని నిన్ననే సీఐడీకి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఆర్జీవీ తరఫున అతని న్యాయవాది నాని బాబు గుంటూరు సీఐడీ కార్యాలయానికి వచ్చారు. ఎనిమిది వారాల పాటు విచారణకు హాజరుకాలేరని.. ఎనిమిది వారాల పాటు సమయం ఇవ్వాలని లిఖిత పూర్వకంగా సీఐడీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై సీఐడీ అధికారులు ఎలా స్పందిస్తారనే ఆసక్తి నెలకొంది. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాపై సీఐడీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా ఉందని ఆర్జీవీపై ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆర్జీవీ విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు సీఐడీ కూడా ఆర్జీవీని విచారించాలని నిర్ణయించింది. అయితే సీఐడీ విచారణకు దర్శకుడు గైర్హాజరవడంతో తదుపరి కార్యచరణ ఎలా ఉండబోతుంది అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. సోమవారం సీఐడీ అధికారులు విచారణ కోసం డైరెక్టర్ రాంగోపాల్ వర్మను గుంటూరు సీఐడీ కార్యాలయానికి రమ్మన్నారని.. విచారణ హాజరుకావడానికి కొంత టైం అడిగామని న్యాయవాది నానిబాబు తెలిపారు. దానికి సంబంధించిన వినతి పత్రాన్ని అధికారులకు అందించామన్నారు. సీఐడీ విచారణకు హాజరుకావడానికి రాంగోపాల్ వర్మ 8 వారాలు టైం అడిగారని ఆర్జీవీ అడ్వకేట్ నానిబాబు వెల్లడించారు. కాగా.. ఇటీవల ఒంగోలు సీఐ ముందు ఆర్జీవీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై గత ఏడాది నవంబర్ 10న వర్మపై మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నవంబర్ 19, 25 తేదీల్లో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరుకాలేదు. పోలీస్ విచారణకు హాజరుకాకుండా కొద్ది రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందారు ఆర్జీవీ. ఈనెల 4న విచారణకు రావాలని పోలీసులు మరోసారి నోటీసులు ఇవ్వగా.. ఈనెల 7న విచారణకు హాజరయ్యారు రాంగోపాల్ వర్మ. దాదాపు 12 గంటల పాటు ఆర్జీవీ విచారణ కొనసాగింది.

## తిరుమలను దర్శించుకున్న ఏపీ హైకోర్టు సీజే




**తిరుమల, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. నిన్న తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి గృహానికి చేరుకున్న ఆయనకు టీటీడీ అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. సోమవారం తెల్లవారుజామున జస్టిస్ తిరుమలలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు పూజలు అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశ్వీరచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు.

**తిరుమలలో భక్తుల రద్దీ**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 84,536 మంది భక్తులు దర్శించుకోగా 25,890 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.67 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 27 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 15 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వెల్లడించారు.

## సాధారణ రైతులా వ్యవసాయం చేస్తున్న మాజీ మంత్రి



**అమరావతి, ఫిబ్రవరి10 (నినాదం న్యూస్):** ఈ నాయకుని పేరు రెండు తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితమే. రెండు సార్లు వ్యవసాయ శాఖ మంత్రి, రెవెన్యూ మంత్రిగా పనిచేశారు. ఆయనొక మాజీ మంత్రి.. ఓ జాతీయ పార్టీ అత్యున్నత కమిటీ సభ్యులు.. ఓ రాష్ట్రానికి ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు కూడా.. అయితే ఆయన కొన్నేళ్ల పాటు తనను ఎవరు గుర్తుపట్టలేనంతగా సాధారణ రైతు జీవితం గడుపుతూ సోంతూరికే పరిమితమయ్యాడు. కొన్నాళ్ల క్రితం మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. అయినప్పటికీ తన సాధారణ లైఫ్ స్టైల్ ను మాత్రం వీడటం లేదు. ఆయన ఎవరో కాదు.. అందరికీ సుపరిచితుడైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సీడబ్ల్యూసీ సభ్యుడు ఎన్. రఘువీరారెడ్డి. ఏపీలోని అనంతపురం జిల్లాకు చెందిన నాయకుడు రఘువీరా రెడ్డి కొన్నాళ్లుగా సాధారణ రైతులా వ్యవసాయం చేస్తున్నారు. తనే స్వయంగా పొలం దున్నుతూ, కలుపు మొక్కలు తీస్తున్నారు. ఇక ఆయన పొలం పనులు చేస్తున్న వీడియో చూసిన వారు ఒకప్పుడు మంత్రిగా పనిచేసిన నాయకుడు సాధారణ రైతులా పొలం పనులు చేయడం ఏంటని ఆశ్చర్యపోతున్నారు. రఘువీరారెడ్డి 1989, 1999, 2004 లో మడకశిర శాసన సభ్యుడిగా, 2009లో కళ్యాణదుర్గం శాసన సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి కేబినెట్ లో రెండు పర్యాయాలు, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో, అనంతరం రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో మొత్తం 11 ఏండ్లకు పైగా మంత్రిగా పనిచేశారు.

# అర్బన్ పార్క్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

- మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో సెల్ఫీ పాయింట్‌లు ఏర్పాటు చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** ప్రజలకు ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ దగ్గర మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వద్ద వెలుగు మట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసే విధంగా ఆర్చి ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు రెండు వైపుల నుంచి జరగాలని,



మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసేలా సమాచార బోర్డులను సమీకృత కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్కు వచ్చేందుకు వీలుగా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని అన్నారు. అర్బన్ పార్కుకు ప్రత్యేకంగా బస్సు సర్వీస్ నడిపేందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నామనిఅన్నారు. హైదరాబాదులోని ప్రగతి రీసార్ట్ ను ట్రెడిషనల్ ప్లాంట్స్ తో ఆకర్షణీయంగా తయారు చేశారని, అదే రీతిలో వెలుగుమట్ల అర్బన్ పార్కును ఆకర్షణీయంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని , ఒకసారి ప్రగతి రీసార్ట్ కు వెళ్లి పరిశీలించి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వీలైనంత అధికంగా బెస్ట్ వ్యూస్ కనిపించేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులు ఇక్కడ ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల మన పార్క్ కు మంచి గుర్తింపు రావాలని అన్నారు. పార్క్ లో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన సైకిల్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పార్క్ కు ప్రజలు వచ్చి వన భోజనాలు చేసే విధంగా ఏర్పాటు ఉండాలని అన్నారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యూ పాయింట్ దగ్గర చేపడుతున్న నిర్మాణాలు పరిశీలించి, సూచనలు చేశారు. క్యాంటీన్ పూర్తి ప్లాస్టిక్ రహితంగా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశల వారిగా అర్బన్ పార్క్ పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, అటవీ బీట్ అధికారులకు యూనిఫామ్, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిత, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు విడుదల చేయాలి

- డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు జార్జిరెడ్డి




**ఖమ్మం, ఫిబ్రవరి10 (నినాదం న్యూస్):** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ ను పూర్తి స్థాయిలో తక్షణమే విడుదల చేయాలనీ ,ఖమ్మం జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని లిజార్జిరెడ్డి పి. డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు డిమాండ్ చేశారులి. ఖమ్మం జిల్లా కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ లో జిల్లా కమిటీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను చెల్లించని కారణంగా విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోలో జార్జి రెడ్డి పిడిఎసు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్, సహాయ కార్యదర్శి సి.ఎచ్.అజయ్, నాయకులు శ్యామల, కైఫ్, ఇందు,ప్రేమ్ కుమార్,మౌనిక, దీపిక, సంస్కృతి, శిరీష,రాము, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నరు.

## మణుగూరు ఆర్టీసీ డిపోలో కరపత్రాలు పంపిణీ

- సమ్మె సన్నాహక గేట్ మీటింగ్ నిర్వహించిన జేఏసీ నాయకులు



**మణుగూరు ఫిబ్రవరి 10(నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు టీజీఎస్ ఆర్‌టిసి డిపోలో ఆర్టీసీ కార్మిక జేఏసీ చైర్మన్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో గేట్లో ధర్నా నిర్వహించారు. జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి ఎస్ నారాయణ మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికుల న్యాయపరమైన సమస్యలపై గత నెల 27వ తారీఖున రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. సమ్మె నోటీసు పై రాష్ట్ర ప్రభుత్వము ఆర్టీసీ యాజమాన్యాలు రెండు కలిసి నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని, సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సిసిఎస్ ఎస్ ఆర్ బి ఎస్ ఎస్బి టి పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఇబ్బందులను తొలగించాలని తదితర 21 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చర్చల్లో విఫలమైతే వెంటనే సమ్మె చేసేందుకు కూడా వెనకాడబోమని అందుకు కార్మికులంతా యూనియన్లకు అతీతంగా సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సిహెచ్ లింగయ్య పి మురళీమోహన్రావు, ఏ మధుసూదన్ పీ మధు పూర్ణచంద్రావు బి శివ పి లాలయ్య ఓ రమాదేవి వివిధ సంఘాల చెందిన నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీచేసిన డిఐఈవో



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ స్పెల్ ప్రయోగ పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. సోమవారం నాడు ప్రయోగ పరీక్షలు జరుగుతున్న ఇందల్వాయి మోడల్ జూనియర్ కళాశాల, వెక్టార్ జూనియర్ కళాశాల, ఎస్సార్ జూనియర్ కళాశాల, ధర్మారంలోని సాంఘిక సంక్షేమ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. అనంతరం డిఐఈవో రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రం లో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించారు. కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. లైవ్ కెమెరాల ద్వారా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్ధిన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 10 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి పరిశీలించి సమీక్షించారు.

## ఢిల్లీలో ఎగిరిన కాషాయం గల్లీలో ఎగిరేవరకు విశ్రామించొద్దు

- ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్) :** గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ సోమవారం భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఢిల్లీలో ఎగిరిన కాషాయ జెండా గల్లీలో ఎగిరేవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచాయన్నారు గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తాం అంటే కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ కొత్తగా వేసిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు.317 జీవో, ప్రమోషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతో గెలిపించే దిశగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కొండా ఆశన్న, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## జీపీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి





- రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్) :** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్లో, బోధన్ డివిజన్ ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం వేర్వేరుగా మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డీ.ఎల్.పీ.ఓలు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మజ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అయిన అధికారులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు సమాచారం అందించి వారి అనుమతి లేకుండా జిల్లా అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులకు శాఖాపరమైన సమావేశాలు హైదరాబాద్ లో ఏవైనా ఉంటే ముందుగా జిల్లా యంత్రాంగం అనుమతి తీసుకోవాలని, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఉదయం సమయానికి వచ్చి అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.


## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం




**వైరా, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు లో నివాసం ఉంటున్న సీనియర్ సిటిజన్ కాటేపల్లి రామకృష్ణ భార్య కాటేపల్లి సరస్వతి అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు ఆమె నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు వారి కుమారులు కాటేపల్లి విజయ్ కాటేపల్లి కిరణ్ కాటేపల్లి కళ్యాణ్ ముందుకు వచ్చారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్ర నిధి వారు నేత్రాలను సేకరించారు నేత్రదానంకు సహకరించినందుకు కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు నేత్రాలను టెక్నీషియన్ అంబేద్కర్ సేకరించారు కాటేపల్లి సరస్వతి మృతి చెందటం పట్ల పలువురు సంతాపం తెలియజేశారు రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బోర్ర రాజశేఖర్ మిట్టపల్లి కిరణ్ కుమార్ రంగా సింహాద్రి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత చింత నిప్పు వెంకటయ్య మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ వాసవి కొత్తూరి రమణ తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు అనంతరం కాటేపల్లి రామకృష్ణను కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.


## ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, ఫిబ్రవరి10( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి, పొంగులేటి మేనల్లుడు తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శీనన్న రాష్ట్ర మంత్రివర్యులు కావడంతో దయాకర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పొంగులేటి అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటూ కార్యకర్తలను కాపాడుతూ, ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి తగువిధంగా సహాయం చేస్తున్న వ్యక్తి, నన్ను వ్యక్తిగతంగా ప్రత్యేకంగా ఒక సోదరుని లాగా భావించి పార్టీకి వెన్నుదన్నుగా ఉంటున్న మంచి మనసు గల దయాకర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా, ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకల మల్లికార్జున్, మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య,మేకల మహేష్, పాటిబండ్ల ప్రసాదు, భూక్య నాగేంద్రబాబు దొడ్ల వెంకన్న బండి లక్ష్మీనర్సు బాదావత్ నాగరాజు, బండి ఉపేందర్, రాయల నాగ శంకర్, పగిడిపల్లి రాములు, చల్ల మల్లయ్య మామిళ్ళ చిన్న నరసయ్య, గుగులోతు రవి, పల్లపు ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ యాదగిరి ఆశయాలను కొనసాగిద్దాం



**ఖమ్మం, ఫిబ్రవరి10( నినాదం న్యూస్):** అమరజీవి ప్రజా పాంథ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ యాదగిరి అన్న ఆశయా లను కొనసాగించే విధంగా అందరూ కృషి చేయాలని ఆవుల మంగతాయి అన్నారు . సోమవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం. ఈర్లపూడిలో కామ్రేడ్ కే యాదన్న సంస్కరణ సభ నిర్వహించారు. సభను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లాలో కామ్రేడ్ యాదన్న అనేక పోరాటంలో పాల్గొని కష్టనష్టాలు ఓర్చుకొని చివరి వరకు విప్లవోద్యమంలో తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్న పీడిత ప్రజా నేత కామ్రేడ్ యాదన్న విప్లవోద్యమ నిర్మాణంలో ఓ స్తంభం లాంటివాడు పెత్తందారి దోపిడీకి వ్యతిరేకంగా వేలాది పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండలం కార్యదర్శి కెలోత్. లక్ష్మణ్ డివిజన్ నాయకులు పుప్పాల రామారావు కే లోత్ వెంకన్న షేక్ మదర్ సాహెబ్ ఆదేపు సత్యం ఇస్లావత్ రమేష్ కరికాల రామయ్య కోనపుడి సుగుణ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు కామ్రేడ్ యాదన్నకు శ్రద్ధాంజలి ఘటించారు.

## నర్సంపేట కరాటే ఛాంపియన్‌షిప్‌లో వైరా విద్యార్థుల ప్రతిభ



**వైరా, ఫిబ్రవరి10 (నినాదం న్యూస్):** ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన జాతీయ అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో వైరా కరాటే మాస్టర్ రఘు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్ సిల్వర్ గోల్డ్ మెడల్ సాధించారు ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కరాటే అనేది ఒక యుద్ధ కళని పూర్వకాలంలో ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి చేసే సాధనాలలో ఒకటని అన్నారు.కరాటే లో వైరా విద్యార్థులు సాధించిన ప్రతిభను గూర్చి తెలుసుకున్న ఉన్నతాధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు కరాటే మాస్టర్ రఘును అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని మంగళవారం మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారిచే గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ క్యాంపు కొచ్చిన వారందరికీ వారి కుటుంబ సభ్యులకు కొరకు 2000 విలువగల ఉచిత ఫ్యామిలీ కూపన్ ఇవ్వబడును. కూపన్ కార్డును కుటుంబ సభ్యులు ఎవరైనా గాని ఖమ్మం ఆస్పత్రికి పట్టుకొని వెళ్లిన యెడల ఉచిత కంటి పరీక్ష చేయబడును అన్నారు. గ్రామ ప్రజలు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోఆర్డినేటర్ కండె దేవేందర్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఓ ప్రకటనలో తెలిపారు.

## ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇసుక క్వారీలు

### -జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం(నూగూర్) నినాదం న్యూస్ : ఏజెన్సీ చట్టాలకు విరు ద్ధంగా ఇసుక క్వారీలు నిర్వహణ జరుగు తుందని పూనెం సాయి ఆరోపిం చారు. వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ సమావేశంలో ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన,ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని నూగూరు వెంకటాపురం మండలంలో వివిధ ఆదివాసి గ్రామాల్లో ఇసుక క్వారీలు ఫైలు చేస్తూ (డిఎల్ఎస్సి) నిర్వహించకుండా ఇసుక ర్యాంపుల కార్య నిర్వహణలు జరుపుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు సైతం ఏజెన్సీ ప్రాంత చట్టాలను పాతర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన ఇసుక సొసైటీల పేరుతో గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని, పట్టా భూముల క్వారీలకు ఎటువంటి సర్వేలు నిర్వహించకుండా అనుమతులు ఇస్తున్నారని ఇది రాజ్యాంగాన్ని కూని చేయటమేనని అన్నారు. జిల్లా అధికారులు కూడా గిరిజన ఇసుక సొసైటీ డి,ఎల్,ఎస్,సి నిర్వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇది కేవలం గిరిజన అభివృద్ధి నీ అడ్డుకోవడానికి తావిస్తుందని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిద్ర మత్తు వదిలి వెంటనే (డిఎల్ఎస్సి) నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఏటూర్ నాగారం (ఐటిడిఏ) వ్యాప్తంగా పట్టా భూముల పేర్లతో అక్రమంగా ఇసుక క్వారీలకు అనుమతులు ఇస్తున్నారని,ఇప్పటివరకు పట్టా భూముల్లో ఇసుకను మేటలను తొగించి ఎంత భూమి సాగు చేశారని ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడిగారు.పట్టా భూములకు ఇసుక మేటలు తొలగిపులకు అనుమతులు ఇవ్వాలంటే,మరల వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా ఉంటేనే వాటికే అనుమతులు ఇవ్వాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అందవలసిన ఫలాలు గిరిజనేతరుల చేతులకు వెళ్తున్నాయని,ఇసుక ర్యాంపులో బినామీ వ్యవస్థను నిర్మూలించే విధంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ యువత నరేష్,చంటి, రవి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలే

### - జిల్లా విద్యాధికారి రాజేందర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరింతగా ఎదిగి నూతన ఆవిష్కరణకు నాంది పలుకాలని జిల్లా విద్యాధికారి రాజేందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సైన్స్ ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందని ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకొని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. దేశానికి వన్నె తెచ్చే విధంగా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. జిల్లా స్థాయిలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులకు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో మొదటి బహుమతి టి.మణిదీప్, రెండో బహుమతి అలేఖ్య, మూడో బహుమతి అభి లకు డిఈఓ రాజేందర్, ఫిజికల్ సైన్స్ ఫోరం ప్రతినిధులు తంగళ్ళపల్లి కుమార స్వామి, కుసుమ గిరి బాబు, మధు, దేవేందర్ రెడ్డి లు విజేతలకు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్లు లక్ష్మణ్, రమేష్, రాజగోపాల్, జిల్లా సైన్స్ ఆఫీసర్ స్వామి, జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు రఘునాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గండు రాజబాబు, స్థానిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్, ఫిజికల్ సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.

## ఎంపీటీసి స్థానాల ఓటర్ల జాబితా వెల్లడి



**మంగపేట, ఫిబ్రవరి 10 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని 14 ఎంపీటీసి స్థానాలకు సంబంధించి ఆయా ఎంపీటీసి స్థానాల వారీగా ఓటర్ల జాబితాను సోమవారం మంగపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. భద్రు మాట్లాడుతూ ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఓటరు జాబితాను వెల్లడించాల్సిందిగా జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని 14 ఎంపీటీసి స్థానాలకు సంబంధించి ఆయా ఎంపీటీసి స్థానాల వారీగా ఓటరు జాబితాను మండల ప్రజా పరిషత్ మంగపేట కార్యాలయంలో ప్రదర్శన కోసం ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. భద్రు, మండల పంచాయతీ అధికారిణి ఎం.మమత, మండల ప్రజా పరిషత్ కార్యాలయం పర్యవేక్షకులు ఆలేటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలో రాజీపడొద్దు

### - ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను సుందరంగా నిర్మించాలి
### - హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్ ):** ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మించాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, మెటీరియల్ ఏం వాడుతున్నారు, క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు, ఏ బ్రిక్స్ వాడుతున్నారు, తదితర వివరాలను హౌసింగ్ అధికారి రాజేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాంధన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్స్ ను తిరిగి తీసుకువచ్చే విషయమై పరిశీలన చేయనున్నట్లు తెలిపారు.

## పాలకుర్తి జాతరకు విస్తృత ఏర్పాట్లు

### - జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్ ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి మార్చి 1 వరకు పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపడతామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు భక్తులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంచుతామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో ఆలయ ప్రాంగణ మందిరంలో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఎలక్షన్ కోడ్ దృష్టిలో ఉంచుకొని జాతరలో ప్రచారాల కోసం ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని ముందస్తుగా తెలియజేశారు. భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు తొర్రూరు, సూర్యాపేట, హనుమకొండ డిపోల నుండి అదనంగా సర్వీసులు వేయాలన్నారు.

# తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది

- కులగణన సర్వే పై కేటీఆర్ వ్యాఖ్యలు క్షమించురానివి
- బీసీ సమాజం కేటీఆర్ ను క్షమించదు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- కాంగ్రెస్ కు మంచి పేరు వస్తుందనే ఈ అబండాలు



**భూపాలపల్లి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని, కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అంతకు ముందు మొగుళ్లపల్లి ఎంట్రన్స్ లోని రావి చెట్టు నుండి బస్టాండు సెంటర్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించగా, ఆ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పకుండా ఇప్పుడు సర్వే గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస - బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు.

## విజ్ఞాన విహార యాత్రలో విద్యార్థులు



మహాముత్తారం, ఫిబ్రవరి10,(నినాదంన్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కొర్లకుంట, లింగాపూర్, జీలపల్లి, మాదారం, స్తంభంపల్లి, వజనపల్లి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు విజ్ఞాన విహారయాత్రకు తరలివెళ్లారు. ఆయా పాఠశాలలకు చెందిన సుమారు 120మంది విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లి పరకాల అమరధామం చూపించి ఆనాటి రజాకార్ల నుంచి సాయుధ పోరాటం చేసిన వారి గురించి వివరించారు. అనంతరం హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, పురావస్తు కేంద్రం, జూ పార్క్, ఖిలా వరంగల్ లోని స్వయంభూ దేవాలయం, ఏకశిలా గుట్ట, కాకతీయ తోరణాలు, చిల్డ్రన్ పార్క్, కుష్ మహల్ తదితర చారిత్రక ప్రదేశాలు సందర్శించారు. విహార యాత్రలో సందర్శించిన ప్రదేశాలతో విద్యార్థులలో సృజనాత్మకత, ఆలోచన శక్తి పెంపొందుతుందని, ఆనాటి సాంస్కృతిక వైభవం, వారు వినియోగించిన భాష, పనిముట్లు, ఆయుధాల గురించి తెలుసుకుంటారని, స్థానిక సంప్రదాయాలు, ఆచారాలు సంస్కృతిని పరిరక్షించడాన్ని ప్రోత్సహిస్తాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరీష కృష్ణమోహన్, రవి నాయక్ హనుమంతు, సతీష్ కుమార్, సుమలత, రాజబాబు రమాదేవి, కృపాకర్, పద్మ రాజేంద్రప్రసాద్, మౌనిక, సమ్మయ్య, జ్యోత్స్న, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- ఈ నెల 27న ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నిక
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** ఈ నెల 27 న జరుగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన పిఓలు, ఏపిఓలు, ఓపిఓ లు, రూటు, సెక్టార్, నోడల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈ నెల 27 న నిర్వహించే వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేటితో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అవుతుందని, 11వ తేదీన నమినేషన్లు పరిశీలన, 13న నామినేషన్లు ఉప సంహరణ ఉంటుందని పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాభితా 13వ తేది సాయంత్రం ఫైనల్ అవుతుందని తెలిపారు. భూపాలపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా 329 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా 7 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ సక్రమంగా నిర్వహించుటలో పిఓ లు, ఏపిఓలు, ఓపిఓల విధులు చాలా కీలకమని తెలిపారు. ఎన్నికలకు 13 మంది పీఓ లు, 12 మంది ఏపిఓలు, 24 మంది ఒపిఓ లను నియమించామని తెలిపారు. విధులపై పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఎన్నికల సంఘం విడుదల చేసిన హ్యాండ్ బుక్ ప్రకారం సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు హ్యాండ్ బుక్ ను చదవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపరు ద్వారా జరుగుతుందని తెలిపారు. 17 ఏ ఉండదని కౌంటర్ ఫైల్ మాత్రమే ఉంటుందని, ఓటరుతో కౌంటర్ ఫైల్ పై సంతకం తీసుకోవాలని, కౌంటర్ ఫైల్ పై ఓటరు యొక్క సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్రం సంఖ్య తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. పురుషుల, మహిళా ఓటర్ల సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇవ్వాలని, ఓటర్లు ఓటు హక్కులో పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారా ఓటు వేసే వ్యక్తి పేరు పక్కన క్రమసంఖ్యలో మాత్రమే నంబర్లు వ్రాయాలని తెలిపారు.

## అక్రమ బిల్లులపై విచారణ జరపాలి

- జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



**వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 10,నినాదం న్యూస్ :** వెంకటాపురం ఐసిడిఎస్ పరిధిలో జరిగిన అక్రమ బిల్లులపై విచారణ జరపాలని కోరుతూ జిల్లా పర్యవేక్షణ అధికారికి సోమవారం నాడు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెంకటాపురం పరిధిలో ని అంగన్ వాడి కేంద్రాలలో అంగన్ వాడి సిబ్బంది సమయపాలన పాటించాలని, మరియు చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని,0-6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల ఉన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లులకు ఐసిడిఎస్ పథకం కింద నాణ్యమైన పోషకాహారం మెనూ ప్రకారం అందించాలని కోరారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొన్ని అంగన్ వాడి కేంద్రాల్లో అంగన్ వాడి టీచర్లు సిబ్బంది, సకాలంలో సమయపాలన పాటించడం లేదని సూపర్వైజర్స్,డి డబ్ల్యు ఓ,2023సం,నుండి 2024 సం,వరకు ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు, నాగరాజు, సురిటీ నవదీప్, బొగ్గుల రాజ్ కుమార్, సోర్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**(నర్సంపేట, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** గతంలో ఏ ప్రభుత్వం ఎదుర్కోలేని ప్రజా వ్యతిరేకత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కుంటున్నదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు.రైతు భరోసా , ఋణ మాఫీ ,రైతు బంధు ఇవ్వకుండా రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు.పథకాల అమలు చేయడానికి ఎన్నికల కోడ్ వచ్చింది అని చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు,రైతులు లేరన్నారు.స్థానిక ఎన్నికల కోసం మీరు చేసిన మాయాజాలం అని, త్వరలో జరిగే స్థానిక ఎన్నికలలో ప్రజల నుండి తిరుగుబాటు వస్తుందన్నారు.శాంతియుత వాతావరణం లో ఎవరికి ఇబ్బంది లేకుండా రైతులు, రైతు కూలీలు,వ్యవసాయ పనులకు వెళ్లేటువంటి సమయంలో నిరసన కార్యక్రమ%శీ%లో భాగస్వాములైనారన్నారు.ఈ కార్యక్రమం చాలా గొప్ప స్ఫూర్తినిచ్చినటువంటి కార్యక్రమన్నారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఉంటాయన్నారు.నర్సంపేటలో మహిళలు, పెన్షనర్ల నిరసన కార్యక్రమ%శీ% పెద్ద ఎత్తున ఉంటదన్నారు. ఎన్నికలు వస్తాయని తెలిసి పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని పెద్ది ఆరోపించారు.ఇవాళ రేవంత్ రెడ్డి బ్యాక్ ఎండ్ ఆఫీస్ చేస్తున్న కుట్రల ఫలితమే ఎన్నికల కోడ్ డ్రామా అన్నారు.స్థానిక సంస్థల జడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచ్,మున్సిపాలిటీ ఎన్నికల వరకే కాంగ్రెస్ పార్టీ వాయిదా పెడుతుందాన్నారు.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థలు ఎప్పుడూ వచ్చిన తిరుగుబాటు తప్పదని పెద్ది జోష్యం చెప్పారు.నియోజకవర్గంలో దాదాపుగా 16 వేల మంది పైగా కూలీలు 12000 వేల రూపాయల పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అర్హులుగా ఉన్నారన్నారు.రుణమాఫీ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం లేదన్నారు.పథకాలని అమలు చేయకుండా ఎన్నికలకు గనక కాంగ్రెస్ పార్టీ పోతే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు. రాష్ట్ర మాజీ రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, నర్సంపేట రూరల్ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, బిఆర్టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, రావుల సతీష్, మాజీ కౌన్సిలర్లు దేవోజు సదానందం పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు

### -జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులు ఆదేశించారు.

## రికవరి చేసిన సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు



**భూపాలపల్లి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో భూపాలపల్లి పోలీసులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను తక్కువ సమయంలో రికవరీ చేసి బాధితులకు సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా డిఎస్పి సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్ లు మాట్లాడుతూ..వివిధ సమయాల్లో బాధితుల సెల్ ఫోన్ లు మిస్సవ్వగా, అట్టి వివరాలు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ నంబర్, పూర్తి వివరాలను వెబ్సైట్లో పొందుపరిచి 13 మంది ఫోన్లు రికవరీ చేసి వారికి అందించడం జరిగింది తెలిపారు. ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్సైట్లో సెల్ ఫోన్ కు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలా చేయడంవల్ల సెల్ ఫోన్ రికవరీ సులభంగా జరుగుతుందని డిఎస్పి సంపత్ రావు చెప్పారు.


## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

### -ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధితులు



**మంగపేట, ఫిబ్రవరి 10 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని తిమ్మంపేట ఎస్సీ ( నేతకాని వాడ ) కాలనీలో గాంధెర్ల సమ్మక్క చెందిన గడ్డి ఇల్లు ప్రమాదవశాత్తు సోమవారం కాలిపోయింది. ఇల్లు కాలుతున్న సమయంలో ఇంట్లో ఎవరు లేక పోవడంతో ఇంట్లో ఉన్న సామాన్లు పూర్తిగా కాలి పోయింది. ఇందుకు సంబంధించి వివరాలు. తిమ్మంపేట ఎస్సీ ( నేతకాని వాడ ) కాలనీకి చెందిన గాంధెర్ల సమ్మక్క గ్రామలోని ఓ రైతుకు పొలం పనుల కోసం కూలీకి వెళ్ళింది. సోమవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో సమ్మక్కకు చెందిన గడ్డి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సమ్మక్క పొలం నుండి ఇంటి వద్దకు వచ్చేసరికే ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో ఇంట్లోని 20 వేల రూపాయల నగదుతో పాటు బీరువా, టీవీ, మంచాలు, ఇతర వంట సామాన్లు, ఫ్యాన్లు, బట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. ఇంటితో పాటు ఇంట్లోని విలువైన సామానులు, వస్తువులు కాలిపోవడంతో సుమారు 2 లక్షలు నష్టం వాటిల్లినట్లు గాంధెర్ల సమ్మక్క రోదిస్తూ తెలిపింది. ఇల్లు కాలిపోవడంతో తమ కుటుంబానికి నిలువ నీడ లేకుండా పోయిందని, ప్రభుత్వం, అధికారులు తమ కుటుంబాన్ని ఆదుకోవాలని గాంధెర్ల సమ్మక్క కోరుతుంది.

## బాధిత కుటుంబానికి రెవెన్యూ అధికారుల సహాయం



**మంగపేట, ఫిబ్రవరి 10 ( నినాదం న్యూస్ ) :** మండలం లోని తిమ్మంపేట ఎస్సీ ( నేతకాని వాడ ) కాలనీలో గాంధెర్ల సమ్మక్క చెందిన గడ్డి ఇల్లు ప్రమాదవశాత్తు సోమవారం కాలిపోయింది. సంఘటనా స్థలాన్ని మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ బి.శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందితో పరిశీలించారు. అగ్ని ప్రమాదంలో ఇంటితో పాటు ఇంటిలోని విలువైన వస్తువులు, సామానులు కాలిపోవడంతో సుమారు రెండు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రెవెన్యూ అధికారులు అంచనా వేశారు. బాధిత కుటుంబానికి సహాయంగా 25 కిలోల బియ్యంను రెవెన్యూ అధికారులు అందచేశారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు

● ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** సుభాష్ నగర్‌లోని లిటిల్ స్టార్ హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన "రోబోటిక్ గాల అండ్ టెక్ టోపియా" విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి (సైన్స్ ఫెయిర్) ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ పై ఆసక్తి పెంచుకోవడం చాలా అవసరం. ఈ విధమైన ప్రదర్శనలు విద్యార్థుల లో సృజనాత్మకతను, పరిశోధనా ధోరణిని ప్రోత్సహిస్తాయని తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని, ఈ ఫెయిర్‌లో ప్రదర్శించిన ప్రాజెక్టులు వారి పరిశోధనా నైపుణ్యాలను మెరుగుపరిచేలా చేస్తాయి అని ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత ఆలోచన శక్తి పెంపొందించుటకు వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసి ఉత్సాహంగా



పాల్గొనుటకు ప్రోత్సహించిన అధ్యాపక గ్రంధాన్ని పాఠశాల యాజమాన్యంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, యువ నాయకులు నదీం రాయి, బౌరంపేట్ కౌన్సిలర్ బాల్ రెడ్డి, సిద్ధిఖీ, యాదగిరి



హరిబాబు ప్రభాకర్ హరీష్ మరియు స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ అల్తాఫ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు ఒసమా, హెచ్ఎం స్వప్న ఇన్చార్జి సుకన్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సన్మానం



**మహేశ్వరం, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ శ్రీ సాయి బాలాజీ హెూమ్స్ ఫేస్ 2 కాలని లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి దంపతులు ఈ సందర్భంగా చిగిరింత దంపతులను కాలని వాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మాట్లాడుతూ... కాలనిలో సమస్యలు అన్ని పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పోటీ చేసిన సమయంలో ఈ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం చూసి ప్రచార సమయంలో చాలా ఇబ్బందులు పడ్డం అని అన్నారు. మీ అందరి సహకారంతో కార్పొరేటర్ గా గెలవడం మేయర్ కావడంతో రోడ్లు, డ్రినేజీలు పూర్తి చేయగలిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలని కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



**మహేశ్వరం, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మూడ నరసమ్మ ఆదివారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే నరసమ్మ ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నరసమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ. 5వేలు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల గడ్డమీది తండా గ్రామపంచాయతీలో అనారోగ్యంతో మరణించిన చినావత్ అఖిల కుటుంబ సభ్యులను పరామర్శించి అఖిల కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు నరసింహ అశోక్ రామచంద్రయ్య రాజు రమేష్ బన్సీ శ్రీను సోమ్లా శంకర్ రవి కృష్ణ గిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో మౌలిక వసతులు కల్పించాలి

● ప్రజావాణిలో బిజెపి నాయకుల ఫిర్యాదు



**అల్వాల్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా ప్రజా వాణి కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ డాక్టర్లు. సర్జన్ కొరకు మరియు ఆసుపత్రి లో మౌలిక వసతుల కొరకు జిల్లా డిఆర్ఓ శ్రీమతి రాధిక గారికి. జిల్లా డిఎంహెచ్ఓ అధికారి రఘునాథ్ రావుకు వినతిపత్రం అందజేశారు. అల్వాల్ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను వెంటనే తీర్చాలని లేనిచో ఆసుపత్రి సమస్యలపై ప్రజలతో కలసి ఆందోళన చేపడతామని హెచ్చరించారుకార్యక్రమంలో అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్, నియోజకవర్గ కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్,జిల్లా నాయకులు చింతల మాణిక్య రెడ్డి,తూప్రాన్ లక్ష్మణ్,బాబి అధికారి,మహిపాల్ రెడ్డి, రాజు , సర్వేశ్వర్ రావు, అనిల్, వెల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చింతల కనకరెడ్డి జయంతి వేడుకలు



**అల్వాల్, జనవరి 10 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి జయంతి సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభిమానులు అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చింతల కనుక రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు ఆయన చేసిన మంచి పనులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ బి ఆర్ ఎస్ నాయకులు యాదగిరి గౌడ్ ,ప్రేమ్ కుమార్, సాజిద్ అరుణ్ కుమార్, లింగారెడ్డి, హరి ప్రసాద్, భాస్కర్, మీనా, జనజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహెూత్సవం



**మహేశ్వరం, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** కడ్తాల్‌జి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక స్వాగతం పలుకుతూ శాలువతో ఘనంగా సత్కరించారు. సోమవారం కడ్తాల పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం కార్యక్రమానికి హాజరైన టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారి కళ్యాణం అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి





● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం/ పటాన్ చెరు ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పటాన్ చెరు మ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం బచ్చుగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవం, జాతర ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట రెడ్డి, అంతిరెడ్డి, బిక్షపతి, రామచందర్, జంగారెడ్డి, గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 57 ఫిర్యాదులు





● సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 57 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం

● కొంపల్లి మున్సిపాలిటీలో రూ.1.2 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** కొంపల్లి మున్సిపాలిటీ ఛాంద్ర విలాస్, సిల్వర్ లీఫ్, అపర్ణా పామ్స్ గ్రోవ్స్, రాయల్ పార్క్-2 మరియు వడ్డేర బస్తీ ప్రాంతాల్లో రూ.1.2 కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ( యు జి డి) పనులను శాసనసభ బి ఆర్ ఎస్ పార్టీ విప్పు ఎమ్మెల్యే వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నగరాభివృద్ధిలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యత ఎంతో ఉంటుందన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య నీటి పారుదల సౌకర్యాలను అందించడానికి ఈ యు జి డి ప్రాజెక్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందిని పేర్కొన్నారు. ప్రజలకు అధునాతన వసతులు అందించేందుకు తాను అన్నివిధాల కృషి చేస్తున్నానని అన్నారు. అనంతరం త్వరితగతిన ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేవేందర్ యాదవ్, రవీందర్ యాదవ్, వినోద్, ప్రవీణ్ రావు, దప్పు కిరణ్, లక్ష్మణ్, సంగీత రెడ్డి, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం పట్టివేత

**జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)** సంగారెడ్డి రామచంద్రపురం కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత కొల్లూరు ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ వద్ద అక్రమంగా లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని SOT పోలీసులు పట్టుకున్నారు. రాజేంద్రనగర్ నుంచి ముంబైకి రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పక్క సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. 26 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని లారీని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి కొల్లూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## పగలే వెన్నెల

పట్టపగలే వెలుగుతున్న వీధిదీపాలు

పట్టించుకోని అధికారులు

**అల్వాల్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఉన్నతాధికారులు నిఘ లోపం సిబ్బంది నిర్లక్ష్య ధోరణి కారణంగా వీధి దీపాల నిర్వహణ మీది పాలవుతుందని స్పష్టంగా అర్థం అవుతుంది అటు అధికారులు. సిబ్బంది పట్టించుకోకపోవడంతో విద్యుత్ దీపాలు పట్టపగలే వెలుగుతో దర్శనమిస్తున్నాయి. అల్వాల్ డివిజన్ భారతీ నగర్ శ్రీ రామ్ నగర్ తదితర కాలనీలలో గత నాలుగు నెలలుగా రాత్రింబవళ్లు వెలుగుతూనే ఉన్నాయి. రాత్రింబవళ్లు వెలుగుతున్న పట్టించుకో నాథుడే లేడు. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. వీధి దీపాలు నిర్వహణ పట్ల అధికారులు పట్టించుకోకుండా కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పగలు పలకరింత రాత్రి వెక్కిరింత అన్న విధముగా విద్యుత్ దీపాల నిర్వహణ తయారైంది. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వివిధ ప్రాంతాలలో విద్యుత్ దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయని. మరి కొన్ని ప్రాంతాలలో రోజుల తరబడి వెలకాకపోవడం వల్ల అంధకారం అలమడించుకుందని పలువురు స్థానికులు వాపోతున్నారు. ఒకపక్క అప్ర కటిత విద్యుత్ కోత ఇంకొకపక్క పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ విద్యుత్ వృధా అవుతున్న అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు అధికారులు రోజుల తరబడి అనేక ప్రాంతాలలో విద్యుత్ దీపాలు వెలుగుతున్న పట్టించుకోకుండా



దీపాల నిర్వహణ ఈ గాలికి వదిలేసారా అనడానికి నిదర్శనం జిహెచ్ఎంసి ఉప కమషనర్ సంబంధిత ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాల నిర్వహణ సక్రమ మార్గంలో చేపట్టేందుకు బాధ్యుల వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం

● డిసి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కరిస్తామని డిసి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆల్వాల్ సర్కిల్ ప్రజావాణిలో వివిధ అంశాలపై పలు ఫిర్యాదుల పత్రాలను డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులు ప్రజలు ఫిర్యాదులు అందజేశారు. ప్రేమ్ నగర్ కాలనీ మచ్చ బొల్లారంలో మురుగు నీరు నిలబడి కాలనీవాసులకు దుర్గంధవాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులో డిసి ఫిర్యాదులో పేర్కొన్నారు. సుభాష్ నగర్‌లో శానిటేషన్ విద్యుత్తుపై డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న అంశాలపై పలు అధికారులకు వివరించి తొందరలోనే పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఎంసి నరసింహారెడ్డి, స్వామి, నారాయణ రావు, సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా మహెూత్సవం

● ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించిన కాటా శ్రీనివాస్ గౌడ్





**జిన్నారం/ పటాన్ చెరు, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా, ధ్వజస్తంభ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ మహెూత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... శ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా ధ్వజస్తంభ మహెూత్సవంలో పాల్గొనడం పూర్వజన్మసుకృతం అన్నారు. ఆలయంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించడం శు భదాయకమని , ఈ ప్రాంత ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు.

## అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** పోచారం మున్సిపాలిటీలోని ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న జయపురికాలనీ సర్వే నెంబర్ 563, 559 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, రోడ్లు,పార్కు స్థలాల కబ్జాలపై పలువురు కాలనీ ప్లాట్ల యజమానులు సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు. ప్లాట్ల యజమానులైన సీనియర్ పాత్రికేయుడు మామిడి సోమయ్య, అడ్వకేట్ ఏనుగు రామారావు, జగదీష్ కుమార్, లలిత, శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 1968లో ఘట్కేసర్ గ్రామ పంచాయతీ అనుమతితో చేసిన 56.35 ఎకరాల జయపురి కాలనీ లే-అవుట్ పై ఇటీవల కన్నేసిన కొందరు భూకబ్జాదారులు, రియల్టర్లు,స్థానిక రాజకీయ నాయకులు కాలనీలోని పబ్లిక్ రోడ్లను, పార్కు స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. తాము ఆ కాలనీ లే-అవుట్ లో 2004-2005లో ప్లాట్లు కొనుగోలు చేశామని, భూకబ్జాదారులు పబ్లిక్ రోడ్ల ఆక్రమణలతో పాటూ తమ ప్లాట్లను కూడా కబ్జా చేస్తూ కాలనీలోకి తమను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక రాజకీయ నాయకులు, రియల్టర్లు, బిల్డర్లయిన సింగిరెడ్డి రాంరెడ్డి, కోలా మహేష్, దుర్గారెడ్డి, బాబా,మాధవరెడ్డి,వెంకటేశ్వర రావు తదితరులు జయపురి కాలనీ ప్లాట్లను, రోడ్లు,పార్కులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. దీనిపై తాము స్థానిక మున్సిపల్ కమీషనర్ కు, పోచారం పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, దీంతో ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రోడ్లు, పార్కులను, పేదల ప్లాట్లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు హైడ్రా కమీషనర్ ను కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి

- నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్ ):** ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఒలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని పేర్కొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### -5 రోజుల పాటు ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, ఫిబ్రవరి10, (నినాదం న్యూస్):** జమ్మికుంటలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం -బొమ్మల గుడిలో 86వ బ్రహ్మోత్సవాలు సోమవారం స్వామివారి ధ్వజారోహణ తో ఘనంగా ప్రారంభించారు.. దీనితో ఆలయ పరిసరాలలో శివనామస్మరణ తో మారుమోగాయి. ఆలయ ట్రస్టీలైన కొండూరు సభ్యులు అమర్నాథ్ దంపతులచే ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో ధ్వజారోహణము, అగ్ని ప్రతిష్ట ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. 11 ఫిబ్రవరి2025 మంగళవారం ఉదయం నిత్యసేవా కార్యక్రమం, సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం, 12 ఫిబ్రవరి2025న మధ్యాహ్నం శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం,13ఫిబ్రవరి2025 రాత్రి పెద్ద రథోత్సవం,14ఫిబ్రవరి2025 ఉదయం 11 గంటల 20 నిమిషాల నుండి చిన్న రథోత్సవ కార్యక్రమం జమ్మికుంట పురవీధుల గుండా నిర్వహిస్తూ తపస్వి డ్యాన్స్ అకాడమీ వారిచే నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడును..15ఫిబ్రవరి2025 స్వామివారికి పవళింపు ఏకాదశి స్వామి వారు గర్భాలయ ప్రవేశం తో బ్రహ్మోత్సవ ముగింపు తో కార్యక్రమాలు నిర్వహించనున్నారు..

## కొండగట్టు అంజన్నకు బంగారు తాపడంతో కిరీటం



**మల్యాల ,ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కొండగట్టు సోమవారం ఏ ఎన్ ఆర్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ హైదరాబాద్ కు చెందిన ఏ .మహేశ్వర్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి వారికి రాగి రేకుపై బంగారు తాపడంతో కిరీటం సుమారు 325 గ్రాములు అలాగే గర్భాలయ ద్వారంనకు కుడి ఎడమవైపునకు ద్వారబంధనం వెండి తొడుగులు 48 కిలోల 500 గ్రాముల గల వెండిని కానుకగా సమర్పించినారని ఆలయ కార్యనిర్వహణ అధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## మేము సైతం శేఖర్ అన్నకోసమని కదం తొక్కిన పట్టభద్రులు



**కరీంనగర్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్ ):** కరీంనగర్ జిల్లాలోని పద్మనాయక కళ్యాణ మండపం నుండి ట్రస్మా బలపరిచిన అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు నామినేషన్ ర్యాలీ ఘనంగా ప్రారంభమైంది సుమారుగా 3000 మంది పట్టభద్రులు 100 కార్లతో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు చాలా ప్రత్యేకమైన రోజుగా గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి ట్రస్మ బలపరిచిన శ్రీ యాదగిరి శేఖర్ రావు నామినేషన్ వేసిన శుభ సందర్భంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ముకుమ్మడిగా యాదగిరి శేఖర్ రావు గారిని ఎమ్మెల్సీగా గెలిపిస్తామని ప్రతిజ్ఞ పూనారు శేఖర్ అన్న కోసం నేను సైతం అంటూ కతం తొక్కిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు టీచర్లు ఇది కామన్ మ్యాన్ కి కార్పొరేట్ మ్యాన్ కి జరుగుతున్న ఎలక్షన్స్ అని పట్టబద్రుల ఆలోచించి మీ ఆకిట్లో ఉండే వాడినని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టభద్రుల భవిత నిర్మాణానికి నాంది పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, సెక్రెటరీ ఐ.వి రమణ రావు, ట్రెజరీ జయసింహ గౌడ్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు,కరీంనగర్ పట్టణ సెక్రటరీ బొమ్మ శ్రీకాంత్ గౌడ్ ,శ్రీనివాస్ పట్టణ ట్రెజరీ 33 జిల్లాల ట్రస్మా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ట్రెజరీలు వైయస్సార్ యూత్ అధ్యక్షులు కేతన్ రావు, హర్షిత్ రావు,వెంకీ, నిఖిల్,అక్షయ్, అశోక్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.


## పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి లైశెట్టి హరికృష్ణ



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్ ):** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం న్యాయవాది లైశెట్టి హరికృష్ణ సోమవారం నాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో సోమవారం ఆయన నామినేషన్ వేశారు.నామినేషన్ అనంతరం హరికృష్ణ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన నిరుద్యోగ సమస్య, ఉద్యోగ అవకాశాల కల్పన, పట్టభద్రులకు ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్ల అమలు, విద్యారంగంలో నాణ్యమైన బోధన, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించి, వారి హక్కుల కోసం పోరాడడమే కాకుండా ప్రభుత్వ విధానాలలో పట్టభద్రుల ప్రయోజనాలకు ప్రాధాన్యత లభించేలా చేస్తానన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, వ్యవసాయ రంగంలో పట్టభద్రుల పాత్ర, పారిశ్రామిక రంగంలో నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని హరికృష్ణ పేర్కొన్నారు.శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకగా నిలుస్తానని హామీ ఇచ్చిన ఆయన, తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని హరికృష్ణ తెలిపారు.

## పారమిత హెరిటేజ్ స్కూల్‌లో అంబరాన్నంటిన విద్యార్థుల వీడ్కోలు సంబరాలు



**కరీంనగర్, ఫిబ్రవరి 10(నినాదం న్యూస్ ):** స్థానిక కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ సిబియస్ఈ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము నాస్టాల్జియా అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల డైరెక్టర్ రశ్మిత జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో అనేక సవాళ్ళను ఎదుర్కుంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచు కోవాలో తెలిపారు.సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను ,స్వీయ క్రమశిక్షణ , నియంత్రణ ఏర్పరుచుకున్నారు అని అన్నారు.విద్యార్థులు వారి పాఠశాల విద్య ను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు, అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం మరియు నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## దళిత బహుజన గొంతుకను శాసనమండలిలో వినిపిస్తా



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్ ):** దళిత బహుజన మైనార్టీ సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుక శాసన మండలి లో వినిపించడం కోసమే పట్టభద్దుల ఎమ్మెల్సీ గా నామినేషన్ దాఖలు చేసిన అని సర్దార్ రణధీర్ సింగ్ రాణా అన్నారు. ప్రస్తుతం సర్దార్ రణధీర్ సింగ్ రాణా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మరియు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు సోమవారం రోజున కలెక్టరేట్ కార్యాలయంలో పట్టబద్దుల ఎమ్మెల్సీగా నామినేషన్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకులాల్లో పేదలు వివక్షకు గురవుతున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వారి స్థితిగతులు మారడం వాళ్లకు రావాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని పట్టభదులు డిగ్రీలు పీజీలు చేసి ప్రభుత్వ ఉద్యోగం పరీక్షలకు కోచింగ్ తీసుకొని పరిస్థితుల్లో ఉన్నారని నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారందరికీ ఫ్రీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని అన్నారు.పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కరానికి ప్రశ్నించే గొంతుకగా మారి బరిలో నిలిచిన తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.పేద,మధ్యతరగతి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసి సంపాధించిన ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు ఇప్పుడు పట్టభద్రుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.నిరుద్యోగుల సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని అన్నారు.


## ప్రజలకు అందుబాటులోలేని విద్యుత్ శాఖ అధికారులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట విద్యుత్ కార్యాలయంలో సమస్యపై దరఖాస్తు ఇవ్వడానికి వెళ్తే అందుబాటులో లేరని ఈ విషయంపై అధికారులకు ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని సామాజిక కార్యకర్త దిలీప్ ప్రజాపతి తెలిపారు. అక్కడ అప్లికేషన్ ( వినతి పత్రం) తీసుకోవడానికి కూడా అధికారులు లేరని ఆయన తెలిపారు. జమ్మికుంట ఏఈ రమేష్ కి కాల్ చేసి అడగగా ఏ సమయం వరకు కార్యాలయానికి వస్తారు అప్లికేషన్ ఇవ్వాలి అని కోరితే ఇక్కడ ఎవరు అప్లికేషన్ తీసుకోరు నీకు ఇన్వర్డ్ కాపీ ఇవ్వరు నేను కూడా ఇప్పుడు రాను నాకు ఇష్టం వచ్చినప్పుడు ఆఫీసుకు వస్తాను ఇష్టం లేనప్పుడు ఉంటాను ఇష్టం లేనప్పుడు ఉండను అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పాడని దిలీప్ ఆరోపించారు. ఈ విధంగా మాట్లాడి తన సొంత వ్యాపార పనుల కోసం ఎప్పుడు కార్యాలయంలో ఉండని ఏఈ హుజురాబాద్ పోయి అప్లికేషన్ ఇచ్చుకోండి జమ్మికుంటలో అప్లికేషన్ ఇవ్వకండి అని దురుసుగా మాట్లాడారు.ఏఈ లేకపోవడంతో వారి కుర్చీ వినతిపత్రం సమర్పించిన సామాజిక కార్యకర్త దిలీప్ ప్రజాపతి విధులకు హాజరై బయోమెట్రిక్ పెట్టేసి బయట సొంత వ్యాపార పనుల కోసం తిరుగుతున్న జమ్మికుంట ఏఈ రమేష్ పై శాఖపరమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## అలంకారప్రాయంగా మినీ రిజర్వాయర్

- మందుబాబులకు అడ్డాగా ఇల్లంతకుంట చెరువు..
- పట్టించుకోని అధికారులు





**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రి గా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్మించిన మినీ రిజర్వాయర్ అలంకరణ ప్రాయంగా మారి మందు బాబులకు అడ్డాగా మారింది.అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ప్రతినిత్యం వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలిరావడంతో రద్దీగా ఉండేది. ప్రయాణికుల సౌకర్యార్థం ఒక మినీ రిజర్వాయర్ను ఏర్పాటు చేయాలని ఉద్దసంవత్సరంలో- 17 సంవత్సరంలో 50 లక్షల రూపాయల నిధులను కేటాయించి గ్రామంలో ఉన్నటువంటి చెరువు మధ్య భాగంలో రిజర్వాయర్లు నిర్వహించారు. పర్యటకులను ఆకట్టుకునే విధంగా ఉండేందుకు మినీ రిజర్వాయర్ చుట్టూ వివిధ రకాల మొక్కలు నాటడంతో పాటు గార్డెనింగ్ కూడా చేశారు. అధికారుల పర్యవేక్షణ ఉన్నన్ని రోజులు సక్రమంగా ఉన్నటువంటి మినీ రిజర్వాయర్ కాస్త అసాంఘిక కార్యక్రమాలకు మందుబాబులకు అడ్డాగా మారింది. గతంలో ఇల్లంతకుంటను సందర్శించిన అప్పటి దేవాదాయ శాఖ అధికారిని క్రిస్టియాన మినీ రిజర్వాయర్లో నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంతో పాటు పర్యటకుల కోసం బోటింగ్ను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేశారు. నాటి నుండి నేటి వరకు రిజర్వాయర్ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోగా చుక్క నీరు లేకుండా ఎండిపోయి ఎడారిని తలపించేలా ఉంది. సాయంత్రం వేళలో మందుబాబులు మినీ రిజర్వాయర్ పైకి వచ్చి మద్యం సేవించడంతోపాటు విచ్చలవిడిగా ఇష్టం వచ్చినట్లు సీసాలను పరివేయడంతో అక్కడికి వచ్చిన కొద్ది మంది అక్కడి పరిస్థితులు చూసి వెళ్ళిపోతున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రజల ఆనందం కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మినీ రిజర్వాయర్ కాస్త వృధాగా పోతుంది. ఇప్పటికైనా పర్యాటకశాఖ అధికారులు స్పందించి మినీ రిజర్వాయర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న రెండు నెలల్లో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని ఆలోపు రిజర్వాయర్ పనులను పూర్తిచేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కమనీయం... రమణీయం



**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో ప్రతిష్టింపజేసిన వెంకటేశ్వర స్వామి సప్త దశ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవాన్ని కమనీయం రమణీయంగా నిర్వహించారు. ఆలయ వేద పండితులు డింగరి హరికృష్ణ ఆచార్యులు, వేణుగోపాలచారుల వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా సుప్రభాత సేవ, ఆరాధన, నిత్య హోమములను నిర్వహించి సతీ సమేతంగా వెంకటేశ్వర స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి కళ్యాణ వేదికపై తీసుకొని వచ్చారు. పట్టణంలోని వందలాదిమంది భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం గరుడ వాహనంపై స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ముక్కా జితేందర్ గుప్తా మాట్లాడుతూ మంగళ వారం లక్ష మల్లె తులసార్చన, బుధవారం చక్రస్థానంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన గంగాడి క్రిష్ణా రెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** నినాదం పత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జ్ అయిత రాధా కృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణా రెడ్డి పరామర్శించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ అయిత రాజ్యలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు.జిల్లా అధ్యక్షుడు వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొండాల్ రెడ్డి తదతరులు వున్నారు.

## నేటి నుంచి యధావిధిగా భాగ్యనగర్ ఎక్స్ప్రెస్...

### -కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్నగర్ భాగ్యనగర్ ఎక్స్ప్రె స్ రైలును రైల్వే అభివృద్ధి పనులతో ఆటంకం ఉందని రైల్వే అధికారులు అనాలో చిత నిర్ణయం వలన భాగ్య నగర్ ఎక్స్ప్రెస్ 11 రోజుల పాటు రద్దు చేయడం పట్ల ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించిన భాగ్యనగర్ ట్రైన్ ను యధావిదంగా నడిపించుటకు రైల్వే శాఖ అధికారిని ఆదేశించడం జరిగిందని తెలిపారు.నిర్ణయాన్ని హర్షిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు హర్షం వ్యక్తం చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలి


### -కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పనైపోయింది

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్) :** జరగబోయే గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని, బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానికంగా ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ ప్రకారం రావాల్సిన నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం 56000 బాకీ పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా,నిరుద్యోగ భృతి ఇవ్వకున్న పట్టభద్రులు ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తే తీవ్రంగా నష్టపోతారని, భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, బింగి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**చౌటుప్పల్,ఫిబ్రవరి 10(నినాదంన్యూస్):** మండలంలోని లింగోజిగూడెం బ్రిడ్జి క్రింద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అందాజ 35 నుండి 45 సంవత్సరాలు గల వ్యక్తి సోమవారం లింగోజీగూడెం బ్రిడ్జి క్రింద నుండి నడుచుకుంటూ దివిస్ వైపు వెళుతుండగా మూర్ఛ వచ్చి క్రిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. అతని వద్ద ఎలాంటి ఆదారాలు తెలియరాలేదు. ఎవరికైనా సమాచారం తెలిసిన వెంటనే చౌటుప్పల్ పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

## టీలో యాలకులు కలిపి తీసుకుంటున్నారా?



యాలకులను ఆహారంలో జోడించడం వల్ల రుచినే కాదు సువాసనను అందిస్తుంది. భారతీయ వంటకాల్లో వీటి ప్రాధాన్యత ఎక్కువ. ఈ మసాల దినుసును బిర్యానీ, కూరలు, టీ, పానీయాల వరకు అన్నింటిలో ఉపయోగిస్తారు. ముఖ్యంగాటీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు సువాసన, రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: యాలకులు జీర్ణ వ్యవస్థకు చాలా మంచివి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడానికి సహాయపడతాయి, దీని వలన ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ , మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి యాలకులు సహాయపడతాయి.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:** యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. **గుండె ఆరోగ్యానికి మంచిది:** యాలకులు గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి రక్తపోటును తగ్గించడానికి , కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి. యాలకులు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

**ఒత్తిడిని తగ్గిస్తుంది:** యాలకుల సువాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. యాలకులు మెదడును శాంతపరచడానికి , మానసిక స్థితిని మెరుగుపరచడానికి కూడా సహాయపడతాయి.

**నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** యాలకులు నోటి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి నోటి దుర్వాసనను నివారించడానికి , చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. యాలకులు దంతాల పురుగును నివారించడంలో కూడా సహాయపడతాయి. శ్వాసకోశ సమస్యలను నివారిస్తుంది: యాలకులు శ్వాసకోశ సమస్యలను నివారించడంలో కూడా సహాయపడతాయి. ఇవి దగ్గు, జలుబు , ఉబ్బసం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడ తాయి.

**చర్మ ఆరోగ్యానికి మంచిది:** యాలకులు చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , చర్మంపై మొటిమలను నివారించడానికి సహాయపడతాయి. యాలకులు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి.

**జుట్టు ఆరోగ్యానికి మంచిది:** యాలకులు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. యాలకులు జుట్టును బలపరుస్తాయి, జుట్టుకు మెరుపును ఇస్తాయి. టీలో యాలకులు వేసి తీసుకోవడం వల్ల ఈ ప్రయోజనాలన్నీ పొందవచ్చు.

# బాడీ లోషన్ వాడుతున్నారా?



**ఇది ముఖ్యంగా శీతాకాలంలో, తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువగా కనిపిస్తుంది. చర్మం తేమను కోల్పోతే, పొడిదనంతో పాటు, చర్మం అసౌకర్యం గురికావడం వంటి సమస్యలు వస్తాయి. పొడిబారిన చర్మాన్ని మృదువుగా, తేమతో నిండినట్లు ఉంచడానికి బాడీ లోషన్ ఉపయోగించడం చాలా మంచిది. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , పొడిబారడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. అయితే, బాడీ లోషన్ రాసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.**

**సరైన బాడీ లోషన్ ఎంచుకోండి:** మీ చర్మ రకానికి సరిపోయే బాడీ లోషన్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. పొడి చర్మం కోసం, మీరు మాయిశ్చరైజింగ్ పదార్థాలు అధికంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. జిడ్డుగల చర్మం కోసం, మీరు తేలికపాటి ,జిడ్డు లేని బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. సున్నితమైన చర్మం కోసం, మీరు సువాసన లేని , చర్మంపై సున్నితంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. స్నానం చేసిన వెంటనే రాయండి : బాడీ లోషన్ రాసే ముందు మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచడం ముఖ్యం. మీ చర్మాన్ని శుభ్రం చేయడానికి మీరు తేలికపాటి సబ్బును ఉపయోగించవచ్చు. అంతే కాకుండా స్నానం చేసిన వెంటనే మీ చర్మం ఇంకా తేమగా ఉన్నప్పుడు బాడీ లోషన్ రాయడం ఉత్తమం. ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది. బాడీ లోషన్‌ను మసాజ్ చేయండి: బాడీ లోషన్‌ను మీ చర్మానికి మసాజ్ చేయడం వల్ల అది చర్మంలోకి బాగా గ్రహించబడుతుంది. ముఖ్యంగా మోచేతులు , మోకాళ్ళు సాధారణంగా పొడిగా ఉంటాయి. ఈ ప్రాంతాలపై ఎక్కువ శ్రద్ధ వహించడం మరియు ఎక్కువ బాడీ లోషన్ రాయడం ముఖ్యం. రాత్రిపూట బాడీ లోషన్ రాయడం వల్ల మీ చర్మం రోజంతా తేమగా ఉంటుంది. లోషన్: గోరువెచ్చని నీటితో స్నానం చేయండి. వేడి నీరు మీ చర్మం నుండి సహజ నూనెలను తొలగిస్తుంది. దానిని పొడిగా చేస్తుంది. మీ చర్మాన్ని తేమగా ఉంచడానికి పుష్కలంగా నీరు త్రాగండి. పొడిబారిన చర్మానికి కారణమయ్యే కఠినమైన సబ్బులు, ఉత్పత్తులను ఉపయోగించడం మానుకోండి. మీ చర్మాన్ని సూర్యుని నుండి రక్షించండి. పొడిబారిన చర్మం సూర్యకాంతికి త్వరగా రేడియేషన్‌ను గ్రహిస్తుంది. కాబట్టి, సన్‌స్క్రీన్ అప్లై చేయడం చాలా ముఖ్యం.



# డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం

### -రైస్‌కు బదులు దీనిని తీసుకుంటే రెట్టింపు ప్రయోజనం!




జొన్న సంగటి అనేది దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ప్రధాన ఆహారంగా ఉపయోగించే ఒక సంప్రదాయ వంటకం. పూర్వం కాలం నుంచి మన పెద్దలు దీనినే ఎక్కువగా తినేవారు. దీనిని రోజూ తీసుకోవడం వల్ల పరిపుష్టిగా ఉండేవారు. జొన్న సంగటిని జొన్న పిండితో తయారు చేస్తారు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ప్రతిరోజూ జొన్న సంగటి తినడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. పోషక విలువలు జొన్న సంగటిలో అనేక పోషక పదార్థాలు ఉంటాయి, అవి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. జొన్నలలో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందిస్తాయి. అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియకు మంచిది జొన్న సంగటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు చాలా మంచిది. ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది . మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది పేగుల కదలికను సులభతరం చేస్తుంది . జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది జొన్న సంగటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణకు చాలా సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది, దీని వలన ఆహారం ఎక్కువగా తినాలనే కోరిక తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది జొన్న సంగటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. జొన్నలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తాయి, దీని వలన చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగదు. గుండె ఆరోగ్యానికి మంచిది జొన్న సంగటిలో ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి,

ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది , యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఎముకలను బలపరుస్తుంది జొన్న సంగటిలో కాల్షియం , ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటాయి.

## వాముతో ఫుల్ ఆరోగ్యం



మన ఆరోగ్య రక్షణ కోసం మన ఇంట్లోనే మనకు ఉపయోగపడే ఎన్నో రకాల పదార్థాలు ఉన్నాయి. అయితే వాటి అన్నిటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అటువంటి వాటిలో వాము చాలా ముఖ్యమైనది. వాములో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ మైక్రో బయల్ లక్షణాలు ఉంటాయి. వాముతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వాముతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు వాము జీర్ణక్రియకు ఎంతో మంచిది. అజీర్ణం సమస్యతో బాధపడే వారికి, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడే వారికి, వాము ఎంతో బాగా ఉపయోగప డుతుంది. వాములోని థాయ్మోల్ అనే సమ్మేళనం అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించి జీర్ణ క్రియకు దోహదం చేస్తుంది.

## మార్కెట్

### దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఈ వారం ఐపీఓల సందడి నెలకొంది

మొత్తం 8 కంపెనీల పబ్లిక్ ఇష్యూలు ఉన్నాయి. వీటిలో రెండు మెయిన్ బోర్డ్ ఐపీఓలు ఉండగా 6 ఎస్ఎంఈ పబ్లిక్ ఇష్యూలు ఉన్నాయి. వీటితో పాటు మరో 6 కంపెనీల స్టాక్ లిస్టింగ్‌లు ఉన్నాయి. మెయిన్ బోర్డ్ విభాగంలో అజాక్స్ ఇంజినీరింగ్, హెక్సావేర్ టెక్నాలజీస్ సబ్‌స్క్రిప్షన్ కోసం వస్తున్నాయి. ఫిబ్రవరి 10వ తేదీ నుంచే సబ్‌స్క్రిప్షన్ మొదలవుతున్నాయి. ఈ ఐపీఓల వివరాలు ఇప్పుడు చూద్దాం.

**అజాక్స్ ఇంజినీరింగ్ ఐపీఓ...**

అజాక్స్ ఇంజినీరింగ్ ఐపీఓ ఫిబ్రవరి 10వ తేదీన సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమవుతోంది. ధరల శ్రేణి రూ. 599-629గా నిర్ణయించారు. 2.01 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారానే విక్రయిస్తున్నారు. ఐపీఓకు ఐసీఐసీఐ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్, సిటి గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, నువామా వెల్త్ మేనేజ్మెంట్, ఎస్‌బీఐ క్యాపిటల్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఈ ఐపీఓ ఫిబ్రవరి 12న సబ్‌స్క్రిప్షన్ గడువు ముగియనుంది. ఒక్క లాట్‌లో 23 షేర్లు కేటాయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కోసం రూ. 14,467 చెల్లించి సబ్ స్క్రిప్షన్ కోసం అప్లై చేసుకోవాలి. షేర్ల కేటాయింపు ఫిబ్రవరి 13వ తేదీన ఉంటుంది. స్టాక్ మార్కెట్ లిస్టింగ్ ఫిబ్రవరి 17వ తేదీ ఉండే అవకాశం ఉంది.

**హెక్సావేర్ టెక్నాలజీస్...**

హెక్సావేర్ టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 8,750 కోట్లు సమీకరించనుంది. ప్రైస్ బ్యాండ్ రూ. 674-708గా నిర్ణయించారు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా షేర్లు జారీ చేస్తున్నారు. ఐపీఓ తర్వాత ప్రమోటర్ల వాటా 74.1 శాతానికి తగ్గనుంది. ఈ కంపెనీ 2020 సెప్టెంబర్‌లో డీలిస్ట్ అయి దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీ స్టాక్ మార్కెట్లోకి వస్తోంది. డీలిస్ట్ అయిన సమయంలో షేరు రూ. 475గా ఉంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ గడువు ఫిబ్రవరి 14వ తేదీన ముగియ నుంది. ఒక్క లాట్‌లో 21 షేర్లు కేటాయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కోసం రూ. 14,868 చెల్లించాల్సి ఉంటుంద. షేర్ల కేటాయింపు ఫిబ్రవరి 17వ తేదీన పూర్తవుతుంది. స్టాక్ మార్కెట్లో స్టాక్ ఫిబ్రవరి 19 లిస్టయ్యే అవకాశం ఉంటుంది.

**ఎస్ఎంఈ ఐపీఓలు...**

ఈ వారం ఐపీఓకు రానున్న ఎస్ఎంఈల లిస్ట్‌లో చందన్ హెల్త్ కేర్, వోలర్ కార్, పీఎస్ రాజ్ స్టీల్స్, మ్యాక్స్ ఓల్ట్ ఎనర్జీ, షన్ముగ హాస్పిటల్, ఎల్ కే మెహ్తా పాలిమర్స్ ఉన్నాయి. వీటిలో చందన్ హెల్త్ కేర్ అత్యధికంగా రూ.107 కోట్లు సమీకరించనుంది. ఆ తర్వాత మ్యాక్స్ ఓల్ట్ ఎనర్జీ రూ. 54 కోట్లు సేకరించనుంది.

# కొత్తపన్ను విధానంలో టాక్స్ రిబేట్ పెంచిన కేంద్రప్రభుత్వం




2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి మధ్యతరగతి వర్గానికి అదిరిపోయే శు భవార్త చెప్పిందని చెప్పొచ్చు. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ రూ. 12 లక్షలకు పెంచింది. సెక్షన్ 87%లా% కింద ఈ టాక్స్ రిబేట్ వర్తిస్తుంది. ఇంకా వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ పొందే సదుపాయం ఉంటుంది. అంటే.. వీరు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో శ్లాబుల్ని కూడా సవరించింది. దీని ద్వారా కూడా టాక్స్‌పేయర్లు బెనిఫిట్స్ పొందొచ్చు.గత కొంత కాలంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు ప్రకటించకుండా.. కొత్త పన్ను విధానంలో ఊరట కల్పిస్తూ.. డిఫాల్ట్ టాక్స్ రెజిమ్‌గా తీసుకొచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 74 శాతం టాక్స్ పేయర్లు కొత్త పన్ను విధానం కిందనే ఐటీ రిటర్న్స్ దాఖలు చేశారు. అయితే.. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన మార్పులతో దాదాపు 90 శాతం మంది వరకు కొత్త పన్ను విధానానికే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని అంచనా వేశారు సీబీడీటీ ఛైర్‌పర్సన్ రవి అగర్వాల్. అయితే.. ఇప్పటికీ పాత పన్ను విధానం కొందరికి ఆకర్షణీయంగా ఉంటుంది. అందులో ఉన్న బెనిఫిట్స్ ఏంటో చూద్దాం.రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి. ఇక్కడ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, , సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు టాక్స్ ఆదా చేసుకోవచ్చు.పాత పన్ను విధానంలో హౌస్ రెంట్ అలవెన్స్ కూడా ఆదా చేసుకోవచ్చు. ఇది బేసిక్ శాలరీపై ఆధారపడి ఉంటుంది. బేసిక్ శాలరీలో సగం వరకు హెచ్ఆర్ఏ కింద పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంది. ఇంకా రూ. 15 లక్షలకుపైగా ఆదాయం ఉన్నప్పుడు.. పాత పన్ను విధానంలోనే అన్ని టాక్స్ ఎగ్జెంప్షన్స్, డిడక్షన్స్ ఉన్నట్లయితే పన్ను తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ. 50 వేలు పన్ను తగ్గించుకోవచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై గరిష్టంగా రూ. 75 వేల వరకుబీ అదే విధంగా హోం లోన్ వడ్డీపై రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. కింద రూ. 50 వేలు సహా ఇలా పెద్ద మొత్తంలో పన్ను వర్తించే ఆదాయం నుంచి తగ్గించుకొని ప్రయోజనం పొందొచ్చు. ఈ డిడక్షన్స్, పెట్టుబడులు ఉన్నవారు.. టాక్స్ తగ్గించుకునేందుకు ఇప్పటికీ పాత పన్ను విధానంవైపే చూస్తున్నారు.

# పిల్లలకోసం ఎల్ఐసీ కొత్త చిల్డ్రన్ ప్లాన్

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) చిల్డ్రన్ ప్లాన్ అందిస్తోంది. అమృత్ బాల్ పేరిట ఏడాది క్రితం ప్రారంభించిన ఈ పాలసీ ద్వారా సూపర్ బెనిఫిట్స్ కల్పిస్తోంది. ఇందులో 7 ఏళ్లు ప్రీమియం చెల్లిస్తే చాలు.. మీ బాబు, పాప భవిష్యత్తు కోసం చేతికి రూ.13 లక్షలు అందుతాయి. అది ఎలాగో తెలుసుకుందాం.భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) చిన్న పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడేలా సరికొత్త పాలసీని గతేడాది లాంఛ్ చేసిన సంగతి తెలిసిందే. తల్లిదండ్రులు తమ పిలల చదువులు, పెళ్లి కోసం పెట్టుబడి పెడుతుంటారు. అలాంటి వారి కోసం అమృత్ బాల్ పేరితో ఈ పాలసీని అందిస్తోంది. ఎల్ఐసీ అమృత్ బాల్ ప్లాన్ అనేది ఒక నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ. చిన్న పిల్లల పేరుపై తల్లిదండ్రులు, సంరక్షకులు ఈ పాలసీ తీసుకోవచ్చు. పిల్లలకు యుక్త వయసు వచ్చే సరికి పెద్ద మొత్తంలో చేతికి నగదు అందుతుంది. దాంతో పాటు ఇన్సూరెన్స్ కవరేజీ లభిస్తుంది. ఈ పాలసీలో కేవలం 7 సంవత్సరాలు ప్రీమియం చెల్లిస్తే ఒకేసారి రూ. 13 లక్షల వరకు అందుకోవచ్చు. అది ఎలా, పాలసీ ప్రయోజనాలు వంటి వివరాలు తెలుసుకుందాం. ఉన్నత చదువులు, పెళ్లిళ్ల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది. ఇది తల్లిదండ్రులకు తలకుమించిన భారమనే చెప్పాలి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల కోసం ఈ చిల్డ్రన్ ప్లాన్ లాంఛ్ చేసినట్లు ఎల్ఐసీ తెలిపింది. ప్రీమియం పరిమిత కాలం చెల్లించి దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో రాబడి అందుకోవచ్చు. ఈ స్కీమ్‌లో సింగిల్ ప్రీమియం ఆప్షన్ కూడా ఉంటుంది. దీంతో పాటుగా ప్రతి రూ.1000 పొదుపుకి గరిష్ఠంగా రూ.80 వరకు గ్యారెంటీడ్ అడిషన్ లభిస్తోంది. పిల్లల వయసు 18 నుంచి 25 ఏళ్లు వచ్చే సరికి ఈ పాలసీ మెచ్యూరిటీ అవుతుంది. దీంతో వారి చదువు, పెళ్లిళ్ల విషయంలో తల్లిదండ్రులకు భారీ ఉపశమనం లభిస్తుంది.ఈ పాలసీ తీసుకునేందుకు 30 రోజుల వయసు ఉన్న పిల్లల నుంచి గరిష్ఠంగా 13 ఏళ్ల వయసు ఉన్న పిల్లల వరకు అర్హత ఉంటుంది. ఈ ప్లాన్ మెచ్యూరిటీ కనీస వయసు 18 సంవత్సరాలుగా ఉంది. గరిష్ఠ వయసు 25 ఏళ్లు ఎంచుకోవచ్చు. ఈ ప్లాన్ ప్రీమియం పేమెంట్లు 5 సంవత్సరాలు, 6 సంవత్సరాలు, 7 సంవత్సరాల ఆప్షన్లు ఎంచుకోవచ్చు. ఈ పాలసీ టర్మ్ కనీసం 10 ఏళ్లుగా ఉండాలి. గరిష్ఠంగా 25 ఏళ్ల వరకు ఉంటుంది. ఇందులో కనీస సమ్ అష్యూర్డ్ రూ.2 లక్షలు. ఆ తర్వాత ఎంతైనా ఇన్వెస్ట్ చేయొచ్చు.

7 ఏళ్లు కడితే రూ.13 లక్షలు ఎలా?

ఎల్ఐసీ అమృత్ బాల్ పాలసీ తీసుకుంటే ఇందులో 5,6,7 ఏళ్ల టర్మ్ ఎంచుకోవచ్చు. ఒక ఉదాహరణ ద్వారా అర్థం చేసుకుందాం. మీ 5 ఏళ్ల పాప పేరుపై రూ. 5 లక్షల సమ్ అష్యూర్డ్ పై పాలసీ తీసుకున్నారు అనుకుందాం. మీ ప్రీమియం చెల్లింపు టర్మ్ 7 సంవత్సరాలు, పాలసీ మెచ్యూరిటీ టర్మ్ 20 ఏళ్లుగా ఎంచుకోవాలి. ప్రతి సంవత్సరం రూ.73,625 ప్రీమియం చెల్లించాల్సి వస్తుంది. ఇలా ఏడు సంవత్సరాల పాటు ప్రీమియం చెల్లిస్తూ ఉండాలి.20 సంవత్సరాల వరకు పాలసీ కొనసాగుతుంది. అంటే మీ పాపకు 25 ఏళ్లు వస్తాయి. మీరు చెల్లించిన ప్రీమియం రూ. 5.15 లక్షలు అవుతుంది.

దానిపై గ్యారెంటీడ్ అడిషన్స్ ద్వారా మొత్తం రూ.8 లక్షలు అవుతాయి. దీంతో మీకు మెచ్యూరిటీ నాటికి చేతికి రూ.13 లక్షలు అందుతుంది. ఈ స్కీమ్‌లో మీరు 5 సంవత్సరాల ప్రీమియం టెన్యూర్ ఎంచుకోవచ్చు. టర్మ్ తగ్గిస్తే మీరు కట్టే ప్రీమియం పెరుగుతుంది. ఈ పాలసీ పూర్తి వివరాల ఎల్ఐసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

# ఒక్క కారణంతో ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

### -ఇన్వెస్టర్లకు నష్టాలు.. అంతా మాన్షన్ హౌస్ గురించే..!



భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సోమవారం సెషన్లో ఒక దశలో 700 పాయింట్లకుపైగా పడిపోయిన సెన్సెక్స్ ప్రస్తుతం 500 పాయింట్లకుపైగా నష్టాల్లో ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే ఒక స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీని గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.లోయర్ సర్క్యూట్ స్టాక్స్ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నష్టాలు తప్పవు. క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్లపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని.. ఆర్థిక నిపుణుల సలహాతో పెట్టుబడులు పెట్టాలి. ఇంకా ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఇలా జరుగుతుందని చెప్పొచ్చు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి.ఇప్పుడు సోమవారం రోజు కూడా దేశీయ స్టాక్ మార్కె సూచీలు పతనం అవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 77,300 మార్కు పైన కదలాడుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 170 పాయింట్ల పతనంతో 23,400 మార్కు దిగువన ఉంది.ఇలా మార్కెట్లు భారీగా పడుతున్న క్రమంలోనే కొన్ని స్టాక్స్ లాభాల్లో,, మరికొన్ని స్టాక్స్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇప్పుడు ఒక్కరోజే ఒక్క కారణంతో ఏకంగా 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి మనం మాట్లాడుకుందాం. ఇదే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్. ఇది ప్రముఖ విస్కీ బ్రాండ్.. మాన్షన్ హౌస్ పేరిట విస్కీ, జిన్, బ్రాండీ తయారీ, మార్కెటింగ్ సహా విక్రయం చేస్తుంటుంది. ఇప్పుడు తన మాన్షన్ హౌస్, సేవాయ్ క్లబ్ బ్రాండ్ పేరును ఇతర సంస్థలు వినియోగిస్తుండటంపై కంపెనీ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో స్టాక్‌పై భారీగా ఎఫెక్ట్ పడింది. దెబ్బకు 20 శాతం కుప్పకూలిపోయింది.

## మంత్రి శ్రీధర్ బాబు, నరేందర్ రెడ్డిలను కలిసిన మంథని కాంగ్రెస్ నాయకులు



**మంథని ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా సోమవారం మంథని కాంగ్రెస్ నాయకులు సోమవారం కరీంనగర్ లోని వి పార్క్ హోటల్ లో ఐటి, శాసన సభ వ్యవహారాలు, శాసన సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి, వేములవాడ, చొప్పదండి ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, పలువురిని కలిశారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డికి ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, నరేందర్ రెడ్డిలను కలిసిన వారిలో మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య, కుదుదుల వెంకన్న, అజీంఖాన్, తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ షో రూం ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**
మంథని మున్సిపాలిటీ పరిధిలో పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూమ్ ను సోమవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఎక్లాసుపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి నరేష్ పవర్ ట్రాక్ షో రూం & సర్వీస్ సెంటర్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

**పార్థివదేహానికి పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

**పెద్దపల్లి రూలర్ ఫిబ్రవరి 10 (నినాదం):**



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కవ్వంపల్లి అనిల్ ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కవ్వంపల్లి అనిల్ సేవలను మర్చిపోలేమన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తానిపర్తి మోహన్ రావు,నాయకులు బాసంపల్లి వినోద్ కవంపల్లి బాపయ్య,రాజేష్,న్యాతరి పోచయ్య తదితరులు ఉన్నారు.

## 303 ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ గా బుర్ర జగదీశ్వర్ గౌడ్




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**
303 ఇంటర్నేషనల్ వాకర్ అసోసి యేషన్ చీఫ్ అడ్వైజర్ గా బుర్ర జగదీశ్వర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఫ్రెండ్లీ వాకర్ అసోసియేషన్ జిపి గ్రౌండ్ రాంపూర్, కరీంనగర్ నుండి 303 జిల్లా ఏరియా -3 వరంగల్ పరిధిలోని 19 జిల్లాల వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ కేబినెట్లో కమిటీ చీఫ్ అడ్వైజర్ గాబుర్ర జగదీశ్వర్ గౌడ్ ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వాకర్ అసోసియేష న్లకమిటీ సభ్యులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బైరగోని రవీందర్ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాకర్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## విద్యుత్ వినియోగదారుల కోర్ట్ ను సద్వినియోగం చేసుకోవాలి

**సీజీఆర్ఎఫ్-1 చైర్పర్సన్ వేణుగోపాలచారి**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**



విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ను సద్విని యోగం చేసుకోవాలని సీజీఆర్ఎఫ్-1 చైర్ పర్సన్ వేణుగోపాలచారి ప్రజలకు పిలుపునిచ్చారు. అనంత రం ఆయన మాట్లాడుతూవిద్యుత్ వినియోగదారుల కోర్ట్ 11 ఫిబ్రవరి 2025 న సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో గల విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1.00 గంటకు ముగు స్తుందని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ కోర్ట్ సేవాకార్యక్రమంలో వినియోగదారుల సమస్య లైన విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రా న్స్ఫార్మర్లు మార్చడం, వోల్టెజ్ హెచ్చు-తగ్గులు, డిస్ట్రి బ్యూషన్ సిస్టమ్ పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అ దనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నహెచ్చు మొత్తంతో గల బిల్లులు, క్యాటగిరీ మార్పు, సర్వీస్ రద్దు వంటి అంశాలపై విని యోగదారులు రాతపూర్వకంగా దరఖాస్తులు అం దజేస్తే తక్షణమే సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. టిజిఎన్ పిడిసిఎల్ విద్యుత్ విని యోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలని సీజీఆర్ఎఫ్-1 చైర్పర్సన్ వేణుగోపాల చారి తోపాటు, మెంబర్-టెక్నికల్ కె రమేష్, మెంబర్-ఫైనాన్స్ ఆర్ చెరన్ దాస్, ఇండిపెండెంట్ మెంబెర్ ఎం రామారావులు కోరారు.

## ఆఖరి మజిలీ.. ఇక ఆనందమయం

- ఆధునిక హంగులతో మహాప్రస్థానం
- మహాశివరాత్రి కి ప్రారంభించేలా చర్యలు





**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 10(నినాదం):**
జిల్లా కేంద్రంలో గోదావరి నది ఒడ్డున నిర్మించే మహా ప్రస్థాన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఎన్నో ఏళ్ల నుంచి అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరనున్నాయి. మహా ప్రస్థానంలోకి అడుగుపెట్టగానే శివుడి విగ్రహం దర్శనమిచ్చేలా ఏర్పాటు చేశారు. ఇది స్మశానం అని ఆలోచన లేకుండా రంగురంగుల పూల మొక్కలతో తీర్చిదిద్దుతున్నారు.

**ఇల్లు లేని వారికి వరం..**
అద్దె ఇళ్లలో నివసించేవారు అంత్యక్రియలు నిర్వహించాలంటే సౌకర్యాలు లేక ఇబ్బంది పడేవారు. చనిపోతే భౌతిక కాయాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి వారి కోసం కర్మకాండలు నిర్వహించేందుకు ఇందులో అన్ని ఏర్పాట్లు చేశారు. అంతేకాక సొంతిల్లు ఉన్నవారికీ కర్మకాండలు నిర్వహించేందుకు సరైన వసతులు లేని వారికి ఇబ్బందులు తొలగనున్నాయి. ఏటా వానాకాలంలో గోదావరి నది ఒడ్డున మృతదేహాలను ఖననం చేసేందుకు వరద అడ్డంకిగా మారుతోంది. మహాప్రస్థానం నిర్మాణంతో ఈ కష్టాలు తీరనున్నాయి. మహా ప్రస్థానాన్ని అన్ని వసతులతో పూర్తిగా పచ్చదనం నిండి ఉండేలా నిర్మిస్తున్నారు.

**అన్ని హంగులతో..**
మంచిర్యాల పట్టణంలోని గోదావరి నదికి సమీపంలోనే నాలుగెకరాల భూదాన్ భూమిని మహా ప్రస్థానం నిర్మాణానికి కేటాయించారు. రూ.4.42 కోట్లతో నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఇందులో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 కోట్లు కాగా, ఎఫ్డీఎఫ్ నుంచి రూ.42 లక్షలు నిధులు కేటాయించారు. ఆధునిక హంగులతో పనులు తీర్చి దిద్దుతున్నారు. వీటిలో బర్నింగ్ ప్లాట్ ఫాం నిర్మిస్తున్నారు. ఆఖరి మజిలీలో ఎలాంటి కష్టాలు ఉండకూడదని, వచ్చిన వారందరికీ అన్ని సదుపాయాలు ఉండేలా నిర్మాణాలు చేపడుతున్నారు. కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు చూసేలా ఎదురుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా బాత్రూంలు, డ్రెస్సింగ్ రూంలు, కర్మకాండలు చేసుకునేందుకు వీలుగా గదులు, వంట చేసుకునే గదులు నిర్మిస్తున్నారు. అంతేకాకపచ్చదనానికి పెద్దపీట వేస్తున్నారు. సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేస్తున్నారు. పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. కేశ ఖండనం చేసుకుని గోదావరి జలాలతో స్నానాలకు పైపులైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 26న మహాశివరాత్రి ఉండగా, అదేరోజు మహా ప్రస్థానాన్ని ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. ఈనెల 20లోపు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు.

**నిత్యం పర్యవేక్షణ..**
ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మహా ప్రస్థానం నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటి నుంచి నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. అధికారులకు పలు సూచనలు ఇస్తూ పనుల్లో వేగవంతం చేయిస్తున్నారు. మహాశివరాత్రికి ప్రారంభించడానికి పట్టుదలతో ఉన్నారు. దీంతో మరో 16 రోజుల్లో ఆఖరి మజిలీ అవస్థలు తీరనున్నాయి.



## పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధన లక్ష్యంగా కార్యాచరణ
- పీఎం శ్రీ.పాఠశాలల పై సమీక్ష నిర్వహించాలి : కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (నినాదం):**
జిల్లాలో పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా)కింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశిత అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో పీఎం శ్రీ.పాఠశాలాల పై సంబంధిత అధికారులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పీఎం శ్రీ.క్రింద 2 విడతలలో మొత్తం 16 పాఠశాలాలను ఎంపిక చేయడం జరిగిందని, వీటిలో నిర్దేశిత మొదటి దశ అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెల చివరి వరకు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రాబోయే నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మన జిల్లా నుంచి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని, పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు.పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులను,సి.కేటగిరి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను ఒకటికి రెండుసార్లు వారిచే పునరావృతం చేయించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారం పట్టణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం : సిఐ

**ధర్మారం ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్) :**
సంఘటితంగా ముందుకు వచ్చిన వ్యాపార, వాణిజ్య వర్గాలకు కుల సంఘాలకు అభినందనలు. పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్.ధర్మారం పట్టణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం సంఘటితంగా ముందుకు వచ్చిన వ్యాపార, వాణిజ్య వర్గాలు, కుల సంఘాలను పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ అభినందించారు. సోమవారం నాడు ధర్మారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ ఆధ్వర్యంలో వ్యాపార, వాణిజ్య వర్గాలు, కుల సంఘాలతో నిర్వహించిన సమావేశానికి సి ఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని, త్వరితగతిన నిందితులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఒక్కో సిసి కెమెరా 100 మందితో సమానమని, దినదినాభివృద్ధి చెందుతున్న ధర్మారం పట్టణ శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ప్రతి గల్లీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంచి నిర్ణయం తీసుకున్న ధర్మారం ఎస్ఐ శీలం లక్ష్మణ్, కానిస్టేబుల్ రజనీకాంత్ ను సిఐ అభినందించారు. ఇందుకుగాను ముందుకు వచ్చి సీసీ కెమెరా ల ఏర్పాటు కు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.



వారం పది రోజుల్లో ధర్మారం పట్టణంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని సీఐ చెప్పారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఆయా గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి నేరాల నియంత్రణలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఏటీసీ సెంటర్లు

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**



ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ.)లతో పాటు నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ (ఎ.టి.సి.) ద్వారా ఆధునీక సాంకేతికత కలిగిన శిక్షణ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎ.టి.సి. సెంటర్, ఐ.టి.ఐ. కళాశాలను ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ శాఖ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉపాధి శిక్షణ సంస్థ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారామయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి కల్పనకు ఏటీసీ సెంటర్లు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఐ.టి.ఐ. కళాశాలలతో పాటు ఆధునిక సాంకేతికత కలిగిన అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎ.టి.సి. సెంటర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్ మండలాల తహశిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొయ్యిని పూడ్చేది ఎన్నడు... సారూ..?

### ఆదమరిస్తే అంతే సంగతులు..





అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు చేసి సీసీ రోడ్డు నిర్మించారు... కానీ తాగునీటి సరఫరా పైప్ లైన్ వాల్ మరమత్తు కోసం ఏర్పాటు చేసిన గొ య్యి తియ్యగా నెలలు గడుస్తున్నా మరమ్మతు చేయకపోగా గొయ్యని పూడ్చడం లేదు. దీంతో ప్రజలు, వాహనదారులు ఆదమస్తే అంతే సంగ తులు అనే విధంగా ఉన్నప్పటికీ బల్దియా అధికా రులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శి స్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సరఫరా వాల్ ను మరమ్మత్తు చేసి గోయినిపూడ్చాలని పలువురు కోరుతున్నారు.

- మంద శ్రీనివాస్ గౌడ్, నినాదం రిపోర్టర్ సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా

## మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు

**మంథని ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**



ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామాన్ని గత ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కలపగా శాత్రాజుపల్లి గ్రామ ప్రజలు మా గ్రామం ముత్తారం మండలంలోని ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దద్దుల శ్రీధర్ బాబు కలిసి విన్నవించారు . మంత్రి వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు శాత్రజ్ పల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ముత్తారం మండలంలోనే కలుపుతూ జీవో తీసుకొచ్చారు. దీంతో గ్రామ ప్రజలు, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ,సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు , మాజీ జడ్పిటిసి సభ్యులు నాగిని జగన్ మోహన్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని వినతి

**మంథని ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్)**



మంథని మున్సిపాలిటీ బీసీ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొటికారి కిషన్ జీ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంథని మున్సిపల్ పరిధిలో ఐదు గుంటల స్థల ఇచ్చేందుకు మున్సిపల్ పాలక వర్గం తీర్మానం చేశారని, అంతకు పూర్వం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల కేటాయించారని, ఆ నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు వినతిపత్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, నాయకులు కుదుదుల వెంకన్న, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభను చాటిన ఐపీఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):**
అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఐపీఎస్ వి ద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 9వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన 4వ అంతర్జాతీయ మార్షల్ ఆ ర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్, జి హర్షవర్ధన్ కట, స్పారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ వి ద్యార్థులనుఅభినందించారు.ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడు తుం దని తమ స్వీయ రక్షణకు, ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని, కరాటే మాస్టర్ సతీష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఓసిపి3ని తనిఖీ చేసిన రక్షణ బృందం



**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 10, నినాదం:**
ప్రత్యేక రక్షణ చర్యలో భాగంగా ఉపరితల గనుల్లో ప్రమాదాల నివారణ రక్షణ చర్యల పైన ఏర్పాటుచేసిన ప్రత్యేక రక్షణ బృందం ఈరోజు ఓసిపి 3ని తనిఖీ చేసి రక్షణ పరమైన సలహాలు సూచనలు అందజేశారు. ఈ ప్రత్యేక రక్షణ బృందంలో కె. చంద్ర శేఖర్ పిఒ జిడికె సిఎం 2,2ఎ, &5, పి.శ్రీనివాస్ ఎస్ఓ, పి.సైలేంద్ర కుమార్ పిఇ, కె.సమ్మయ్య (డబ్ల్యూ ఓ ఐ) ఉన్నారు, వారి వెంట ఎస్. మధుషధన్ ప్రాజెక్టు అధికారి ఓసిపి 3,ఎస్. సంతోష్ కుమార్ ఏరియా రక్షణ అధికారి, భరత్ కుమార్ మేనేజర్ ఓసిపి 3 ఎస్. నర్సింగరావు సర్వే అధికారి మరియు శంభునాథ్ పాండే రక్షణాధికారి తదితరులు ఉన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

## బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 10(నినాదం)**

జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశమిస్తే , దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తెలిపారు. బిజెపి లీగల్ సెల్ అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కోర్టులో బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిన్యాయవాదులను కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీల్లో అవకాశం ఇచ్చారని, ప్రస్తుతం ఎన్నికల్లో బిజెపి ఒక్క అవకాశంఇవ్వాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని అంజిరెడ్డి ఈ సందర్భంగా న్యాయవాదులను కోరారు. న్యాయవాదుల సమస్యల కోసం గళం విప్పుతానని , న్యాయవాదుల వెన్నంటూ ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అంజిరెడ్డి హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాదులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, భాష సత్యనారాయణ రావు, శ్రవణ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి, పెద్దపల్లి జితేందర్, సుగుర్తి జగదీశ్వర చారి, సోమిడీ వేణు ప్రసాద్, నాగసముద్రం ప్రవీణ్ ,ఉప్పరపల్లి శ్రీనివాస్, గాయత్రీ దేవి, గాజుల స్వప్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాంటి పార్టీల మోసపూరిత మాటలను , వాగ్దానాలను నమ్మవద్దన్నారు. విద్యారంగ సమస్యలు, పట్టభద్రుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం ఆలోచించేది కేవలం బిజెపి యే అన్నారు. జరగబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, సాయిని మల్లేశం, వంగల పవన్, పెద్దపెల్లి జితేందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, మామిడి చైతన్య, గాజుల స్వప్న, సునీత పాల్గొన్నారు.

# బీజేపీతో బీఆర్ఎస్‌ది లోపాయికారి ఒప్పందం

- పట్టభద్రులకు అండగా కాంగ్రెస్ అండగా ఉంటుంది
- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**కరీంనగర్, (నినాదం న్యూస్):**

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతో కేసీఆర్ లోపాయికార ఒప్పందం కుదుర్చుకున్నారని.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అన్నీ కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కరీంనగర్ లో నామినేషన్ దాఖలు చేశారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టగా. భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు, డప్పుచప్పుళ్లు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాల నడుమ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు అండగా నిలుస్తోందని తెలిపారు..కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని కొనియాడారు. కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలిస్తే సీఎం రేవంత్ రెడ్డి నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ రూపాయి కూడా తీసుకు రాలేదని ఆరోపించారు. బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై నలుగురు ఎంపీలు సమాధానం చెప్పాలన్నారు..కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




ట్లాడుతూ . గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందని. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నాలుగు జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారని చెప్పారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పట్టభద్రుల విద్యావ్యవస్థను మార్పు చేస్తున్నామని. మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అర్బన్ నక్సలైట్ల ను ప్రోత్సహిస్తుందంటూ బీజేపీ చేసిన ఆరోపణలను తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక పార్టీ అని గుర్తు చేశారు. మతతత్వ బీజేపీని ఓడించాలని కోరారు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తన విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ గా అందిస్తానని... ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి తనకు రోల్ మోడల్ ఆయన స్ఫూర్తితో పని చేస్తానని తెలిపారు. సింగరేణి లో మైనింగ్, ఆదిలాబాద్ లో గిరిజన యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పిస్తానని చెప్పారు. బీజేపీ మతతత్వ పార్టీ అని బీజేపీ అభ్యర్థి అజ్ఞాని అని ఆరోపించారు. ఈ ఎన్నికలు జ్ఞానికి అజ్ఞానికి జరుగుతున్న పోటీయేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# భూగర్భ జలాల నివేదికను అందించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి 10 (నినాదం)**

భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదికను తక్షణమే అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూగర్భ జలాల సంచార నాణ్యత ప్రయోగశాల వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాల శాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు కింద భూగర్భ జలాల నాణ్యత విశ్లేషణ కోసం సంచార నాణ్యత ప్రయోగశాల (మొబైల్ క్వాలిటీ ల్యాబ్ ఆన్ వీల్స్)ను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.రామగుండం పరిసర ప్రాంతాలు, ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతంలో భూగర్భ జలాల నాణ్యత పై అధ్యయనం చేసి నివేదికల సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలాల అధికారి జి.లావణ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో దొంగల హల్చల్



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 10(నినాదం):**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న నాగార్జున ఫర్టిలైజర్ షాప్ లో రాత్రి 12 గంటల తర్వాత దొంగతనం జరిగిందని షాప్ యజమాని గుండగాని మధుసూదన్ తెలిపారు.ఫర్టిలైజర్ షాప్ వేనుక వైపు నుండి డోర్లను ధ్వంసం చేసి క్యాష్ కౌంటర్ నుండి 20,500 రూపాయల పైచిలుకు నగదు,ఇండోఫీల్ కంపెనీ రసాయన అలక్తో బాక్స్ ను ఎత్తుకెళ్లడం జరిగిందని,వచ్చినా దొంగలు షాప్ లో ఉన్న సీసీటీవీ హార్డ్ డిస్క్ ను తీసుకెళ్లడం జరిగిందన్నారు.అలాగే లక్ష్మీ దినేష్ ఎంటర్ప్రైజెస్ కిరాణం షాపులో పదివేల రూపాయల నగదు దొంగతనం జరిగినట్టు ఆ షాప్ యజమాని తెలిపారు.ఉదయాన్నే మరిపెడ పోలీసులకు సమాచారం అందించగా షాప్ లో దొంగతనం జరిగిన విధానాన్ని పరిశీలించి,ఫింగర్ ప్రింట్ సేకరణ కోసం ఎస్సై సతీష్ మహబూబాబాద్ జిల్లా క్లూస్ టీంకు సమాచారం అందించగానే వచ్చి విచారణ మొదలు పెట్టారు.దొంగలను త్వరగా పట్టుకుని చట్టపరంగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# కన్నతల్లి కరకశత్వం

- ఆక్రమ సంబంధం మోజులో.. కన్న పిల్లలకు విషం పెట్టిన తల్లి
- చావు బతుకుల మధ్యలో చిన్నారులు

**డోర్నకల్ ఫిబ్రవరి 10(నినాదం):**

ఓ తల్లి నవ మాసాలు మోసి కడుపులో కన్నా పిల్లలను అక్రమ సంబంధం మోజులో పడి విష మిచ్చి హత్య చేయడానికి ప్రయత్నించింది. తల్లి అనే పదానికే కళంకం తెచ్చేలా ప్రవర్తించింది.. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం జోగ్యతండ గ్రామంలో కన్నతల్లి రాక్షసతత్వాన్ని చాటింది... అభం శుభం తెలియని చిన్నారులకు కూల్ డ్రింక్ లో విషం కలిపి చంపాలని చూసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది...కుటుంబం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వాంకుడోత్ వెంకటేష్,ఉష కు 9, సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని..వీరికి ఒక కూమారుడు వరుణ్ తేజ్( 7) సంవత్సరాలు..., ఒక పాప నిత్య శ్రీ,(5)సంవత్సరాలు... గత మూడు నెలల క్రితం వెంకటేష్ అనారోగ్యంతో చనిపోయాడు... వెంకటేష్ చనిపోయిన దగ్గర నుండి,తన భార్య ఉషా, వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని,కుమారుడు వరుణ్ తేజ్, కూతురు నిత్య శ్రీ ని చంపాలనే ప్లాన్ వేసింది...ఈ నెల ఐదో తారిఖున ఉదయం 7 గంటలకు కూల్ డ్రింక్



లో గడ్డి మందు కలిపి పిల్లలకు తాపించింది...కూల్ డ్రింక్ దాగిన వెంటనే పిల్లలు వాంతులు చేసుకుంటుంటే గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ తరలించారు.. హాస్పటల్లో డాక్టర్లు పిల్లలను పరీక్షలు చేసిన వెంటనే పాయిజన్ తీసుకున్నట్టు నిర్ధారణ చేశారు.. ఖమ్మం నుంచి అత్యవసర చికిత్స నిమిత్తం వెంటనే హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి రిఫర్ చేశారు.. ప్రాణపాయ స్థితిలో వరుణ్ తేజ్, నిత్యశ్రీ కొట్టుమిట్టు ఆడుతున్నారు.. పిల్లలకు మందు పెట్టిన తల్లి ఉషా తన మీద అనుమానం రాకుండా విషం మందు తాగినట్టు నాటకం అడి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది..ఉషా పై పిల్లల నాయనమ్మ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు



చేసింది.. పిర్యాదు తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు... గతంలో వెంకటేష్ మరణం పై భార్యా ఉషా ఏమైనా విష ప్రయోగం చేసినట్లు కుటుంబం సభ్యులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు... ఉషా పై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని, చిన్నపిల్లలకు న్యాయం చేయాలని కుటుంబం సభ్యులు కోరుతున్నారు..

# ఢిల్లీ తరహాలో కాంగ్రెస్ ఖేల్ ఖతం

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే : బీజేపీ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 10 (నినాదం):**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యి బీజేపీ పార్టీని ఓడించాలని చూస్తున్నాయని బీజేపీ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించిన తరహాలో తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ యువత, ఉపాధ్యాయులను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గత 14 నెలల నుండి మోసం చేస్తుందని విమర్శించారు. 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను, కూలీ రైతులను, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించలేదని పేర్కొన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి పేరుతో యువతను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పీఆర్సీ అందించకుండా ఉద్యోగులను ఉపాధ్యాయులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జి.ఓ 317 కు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల తరపున అప్పటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పోరాటం చేసి జైలుకు వెళ్లారని అన్నారు. అదే విధంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి మరియు 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని ఎన్నో పోరాటాలు చేసిన ఘనత బీజేపీ పార్టీదే అని అన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మరియు నిరుద్యోగ యువతకు అండగా ఉండి వారి తరపున పోరాటం చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రులకు, నిరు ద్యోగ యువతకు



ఉపాధ్యాయులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, పత్తి వెంకట కృష్ణ, ఎనగందుల కృష్ణమూర్తి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, మాధవరపు వెంకట రమణ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, గడ్డం స్వామి రెడ్డి, కర్రె లచ్చన్న, బొద్దున మల్లేష్, గాదె శ్రీనివాస్, బింగి ప్రవీణ్, మెరెడిగొండ శ్రీనివాస్, మెట్టుపల్లి జయరామ రావు, కర్రె చక్రవర్తి, ఆర్నకొండ శ్రీనివాస్, రావణవేణి శ్రీనివాస్, నాగుల రాజన్న, దేవరకొండ వెంకన్న, కొండ వెంకటేష్, చిరంజీవి, చల్లా విక్రమ్, సదయ్య, దుర్గా ప్రసాద్, తరుణ్ సింగ్, కట్కూరి తిరుపతి, ఎల్కపల్లి పవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# నా భర్తతో పెళ్లి మాత్రమే అయింది : సాక్షి అగర్వాల్

నటి సాక్షి అగర్వాల్ జనవరి 2, 2025న తన చిరకాల స్నేహితుడు నవనీత్‌ను వివాహం చేసుకున్నారు.వీరి వివాహం గోవాలో జరిగింది.పెళ్లి తర్వాత కూడా సాక్షి అగర్వాల్ సినిమాల్లో నటిస్తున్నారు.సాక్షి అగర్వాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితంపై షాకింగ్ కామెంట్స్ చేశారు.సినిమా షూటింగ్‌ల్లో బిజీగా ఉండటం వల్ల ఇంకా వైవాహిక జీవితం ప్రారంభించలేదని సాక్షి చెప్పుకొచ్చింది. పెళ్లి మాత్రమే అయిందని, సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండటం వల్ల వైవాహిక జీవితానికి టైమ్ కేటాయించలేదని ఈ భామ తెలిపింది. అయితే వాలెంటైన్స్ డే కోసం తమిళనాడు అంతా ట్రిప్ ప్లాన్ చేసుకున్నామని,ఆ తర్వాత యూరప్‌లో హనీమూన్‌కి వెళ్లాలని అనుకుంటున్నామని సాక్షి అగర్వాల్ చెప్పుకొచ్చింది.



# అభిమానం వేరే... వ్యక్తిగతం వేరు : చిరంజీవి

విశ్వక్ సేన్ నటించిన ‘లైలా’ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన చిరంజీవి పుష్ప–2పై కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై చిరంజీవి మాట్లాడుతూ..అభిమానం వేరు, వ్యక్తిగతం వేరు. ఓ వ్యక్తి మన మనిషి కాదని, దూరం పెట్టడం సరి కాదని చిరంజీవి వ్యాఖ్యానించారు.ఇండస్ట్రీలో హీరోలంతా ఒకటే అని, ఇండస్ట్రీలో అందరూ ఒకటే అని మేసేజ్‌ని ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మన ఇమేజ్, ఫ్యాన్ బేస్ పెరగాలంటే మనం చేసే సినిమా ఇస్తుంది తప్ప.. మనల్ని మనం దూరం చేసుకోవడం కాదంటూ హీరోలకు హితవు పలికారాయన. దానికి నేను గర్విస్తానని. ఇండస్ట్రీ లో ఒక సినిమా బాగా ఆడిరది అంటే ప్రతి ఒక్కరూ హర్షించాలని చిరంజీవి కోరారు.ఓ సినిమా హిట్ అయితే టే ఎంతో మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చిరంజీవి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం చిరంజీవి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.


# చైతన్యను చూస్తుంటే... గర్వంగా ఉంది : నాగార్జున

తండేల్ మూవీ హిట్ కావడంపై అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాగ చైతన్యను చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని ఆయన ఆ పోస్టులో రాసుకొచ్చారు. తండేల్ సినిమా విజయం సాధించడంపై చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో ఈ మేరకు ఆ పోస్టులో.. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశాను. తండేల్ సినిమా మాత్రమే కాదు, నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం అని నాగ చైతన్యను మెచ్చుకున్నారు. అక్కినేని అభిమానులు అంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారని తెలిపారు. ఫ్యాన్స్ ప్రేమకు, సపోర్టుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలానే సాయి పల్లవిపై కూడా ప్రశంసలు కురిపించారు. దేవిశ్రీ ప్రసాద్ నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, ‘తండేల్’ టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారని అంటున్నారు. సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లెవెల్‌కు తీసుకువెళ్లారని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటన అంద రీ కత్తిపడేసిందని కితాబు ఇస్తున్నారు. చందు మొండేటి డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం నెక్స్ట్ లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# నవంబర్ నుంచి దేవర 2 షూటింగ్ ప్రారంభం

ఎన్టీఆర్ హీరోగా నటించిన ‘దేవర’ భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, ‘దేవర పార్ట్–2’ స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ‘వార్–2’ షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.



# జైల్‌లోనే హాయిగా నిద్రపోయా : సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన మేనల్లుడు అర్హాన్ ఖాన్ తో కలిసి దంబ్ బిర్యానీ ఓ పోడ్ కాస్ట్ లో సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు. ఇందులో సల్మాన్ తన జైలు జీవితం, వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితంపై ఆసక్తికర విష యాలు పంచుకున్నారు. నేను సాధారణంగా రోజుకు 2 గంటలు నిద్రపోతా. ఎప్పుడో నెలకోసారి 7గంటలు నిద్రపోతా. షూటింగ్స్ టైమ్ లో ఐదు నిమిషాలు బ్రేక్ దొరికినా కుర్చీలోనే నిద్రపోతాను. సినిమా షూటింగ్స్, ఖాళీగా ఉన్నప్పుడు చాలాసేపు నిద్రపోతా.



నినాదం సినిమా

# టైం వస్తేగానీ ఏదీ తెలియదు : కరీనా కపూర్



తాజాగా నటి కరీనా ఇన్‌స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ‘జీవితంలో మనం అనుకునే సిద్ధాంతాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది’’ అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్‌అలీఖాన్‌పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. ‘‘ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతాయి. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా’’ ఆమె వ్యాఖ్యానించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741